TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

శుక్రవారం ఫిబ్రవరి 27, 2026 | సంపుటి :01 | సంచిక :40 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1:00

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

### శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్



తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

### ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు






భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు),

2లో

## తాగునీరు కలుషితమైతే ఉపేక్షించేది లేదు.. ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు



అమరావతి: శ్రీకాకుళంలో డయేరియా కేసులు వెలుగు చూస్తున్న వేళ ఏపీ మున్సిపల్ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తాగునీరు కలుషితమైతే కమిషనర్లను ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కలుషితం కాని.. సురక్షిత నీరు అందించేలా ఎస్‌వోపీ జారీ చేసింది. అన్ని మున్సిపాలిటీల్లో తాగునీటి పైప్‌లైన్లు తనిఖీ చేయాలని ఆదేశాలిచ్చింది. డ్రైనేజీల్లో నీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొంది.

## కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపాకి భయమెందుకు?: పయ్యావుల



అమరావతి: కల్తీ నెయ్యి అంశంపై శాసనమండలిలో గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకాశం ఇస్తామని మండలి ఛైర్మన్ మోషేను రాజు అన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ వద్దంటారా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

2లో

## ఇంటికో డీసీఎం పంపి కూలగొడతారా?: ఈటల

- ఇళ్ల కూల్చివేతలపై ఆగ్రహం: ఖమ్మంలో "ఇంటికో డీసీఎం" పంపి మరీ ఇళ్లను కూలగొడుతున్నారని, పేద ప్రజల ఆవేదన ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు.
- భూ ఆక్రమణల ఆరోపణ: రాష్ట్రంలో పెద్దలు వేల కోట్ల విలువైన భూములను ఆక్రమించుకున్నా పట్టించుకోవడం లేదని, కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ వద్ద 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనా చర్యలు లేవని విమర్శించారు.



2లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ.. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా



2లో

హైదరాబాద్: తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## వాయుసేన విన్యాసాలు.. 'ప్రచండ్'లో ప్రయాణించనున్న రాష్ట్రపతి



2లో

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్' లో గగన విహారం చేయనున్నారు.

## ప్రభుత్వానికి సలహా ఇవ్వకపోవడం దురదృష్టకరం: పొంగులేటి

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాజెక్టులపై మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వారిద్దరూ అబద్ధాలు ఆడుతున్నారని ఆక్షేపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లు దొరల పాలన సాగిందన్నారు. " రూ.1.08 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి.. నాలుగేళ్లలో కేవలం 110 టీఎంసీలు మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎన్నికలకు ముందే బీఆర్‌ఎస్ హయాంలోనే బ్యారేజీలు కుంగాయి. బీఆర్‌ఎస్, భాజపా ఫెవికాల్ బంధం మనకు కనిపిస్తోంది. నీటి అంశంలో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ప్రభుత్వం వెనక్కి వెళ్లేది లేదు. ఈ విషయంలో ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ సలహా ఇవ్వకపోవడం దురదృష్టకరం" అని పొంగులేటి అన్నారు. 2లో..



## రాయలసీమకు నిజమైన ద్రోహి జగనే: మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఏపీ శాసనమండలిలో అధికార తెదేపా, ప్రతిపక్ష వైకాపా సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభ దద్దరిల్లింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం ఆపిందని.. ఆ ప్రాంతానికి సీఎం చంద్రబాబు అన్యాయం చేశారని వైకాపా సభ్యులు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి ప్రాజెక్టును నిలిపివేశారని ఆ పార్టీ సభ్యులు ఇషాక్ బాషా, రామసుబ్బారెడ్డి ఆరోపించారు.

2లో

## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

- ముందస్తు చర్యలతో ప్రాణనష్టాన్ని నివారించిన అధికారులు
- డయేరియాప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ పర్యటన



డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం పర్యటించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. 2లో..

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

- ఆ ఇద్దరి సభ్యత్వాలపై ఆలోచన చేయాలని
- ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



2లో

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు.

## మండలిలో సోము వీర్రాజుపై దాడికి వైకాపా సభ్యుల యత్నం

అమరావతి: ఏపీ శాసన మండలిలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పైకి వైకాపా సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైకాపా సభ్యులు పట్టుబట్టారు.



2లో

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

# సంపాదకీయం

## సమాఖ్య పాలనపై కొత్త సంవాదం

మన గణతంత్ర రాజ్యం ఇప్పుడు పలు క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్నది. పర్యావరణ సంక్షోభాలకు పరిష్కారాలు, సంప్రదాయ వృత్తి విద్యలకు కొత్త శక్తినివ్వడం, ప్రత్యామ్నాయ విద్య, సమర్థమైన ఆరోగ్య భద్రతా విధానాలు, స్మార్ట్ ఐటీ క్లస్టర్స్, వ్యాపారాలలో కొత్త పద్ధతులు మొదలైన విషయాలలో సమస్త భారతీయుల ఉమ్మడి భవిష్యత్తుకు ఉపయుక్తమైన కొత్త భావాలు, నమూనాలు, ప్రయోగాలు దక్షిణ భారతావని నుంచే ప్రభవిస్తున్నాయి. అలాగే రాజకీయ వ్యవహారాలపై అధునాతన చర్చలూ దక్షిణాదిలోనే ప్రారంభమవుతున్నాయి.భారతదేశ సమాఖ్య పాలనా పద్ధతిపై ప్రస్తుత పరిస్థితులలో చాలా అవసరమైన సంభాషణను తమిళనాడు ప్రారంభించింది. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి గురించి ఎవరూ మాట్లాడని రోజులలో ఆ భావనను ప్రతిపాదించి, సమర్థించిన రాజమన్నార్ కమిటీ (1969--71) స్ఫూర్తితో ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం గత ఏడాది కేంద్రం--రాష్ట్రాల సంబంధాలపై ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన నియమితమైన త్రిసభ్య కమిటీ కొద్ది రోజుల క్రితమే ఒక నివేదికను సమర్పించింది. భారతదేశ సమాఖ్య పాలనా పద్ధతిపై శ్రద్ధాసక్తులు ఉన్నవారందరూ ఆ నివేదికను చదివి, చర్చించాల్సిన అవసరమున్నది. రాజమన్నార్ కమిటీ సూచనలను పునరుద్ఘాటించేందుకు లేదా వాటిని తాజాగా ప్రతిపాదించేందుకే ఈ నివేదిక పరిమితం కాలేదు. భారత రాజ్యాంగం నిర్దేశించిన సమాఖ్య పాలనా పద్ధతిని మెరుగుపరిచేందుకు పలు నిర్దిష్టమైన ప్రతిపాదనలను ప్రజల పరిశీలనకు నివేదించింది.

సరళంగా చెప్పాలంటే ఒక కొత్త సమాఖ్య ఒప్పందం లేదా భారత సమాఖ్యవాద నిర్మాణాత్మక పునర్వ్యవస్థీకరణకు జస్టిస్ కురియన్ కమిటీ నివేదిక విజ్ఞప్తి చేసింది. కేంద్ర--రాష్ట్ర సంబంధాల విషయమై మన రాజ్యాంగం నిర్దేశాలు కేంద్రీకరణవైపే ఎక్కువగా మొగ్గాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎందుకలా జరిగింది? దేశ విభజన అల్లకల్లోల పరిస్థితులలో కొత్త స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అవస్థలు రాజ్యాంగ రచనకు పూనుకున్న మన నాయకులను అమితంగా కలవరపరిచాయి. తత్కారణంగానే కేంద్రానికి ఎక్కువ అధికారాలు కల్పించారు. నాటి అల్లకల్లోల పరిస్థితులు పూర్తిగా సమసిపోయినప్పటికీ అధికారాల కేంద్రీకరణ ఒక వారసత్వ అలవాటుగా మిగిలిపోయింది. ఇది కొత్త రాజకీయ పరిస్థితుల ఆధారంగా తీసుకున్న ఆలోచనాత్మక నిర్ణయం ఎంత మాత్రం కాదు. ఇది మన ప్రజాస్వామిక పాలనలో ఒక తిరోగమనం, సందేహం లేదు. 1990ల్లో ప్రాంతీయ పార్టీల ప్రాభవ ప్రాబల్యాలు, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఆ తిరోగమనాన్ని అడ్డుకోవడంలో విఫలమయ్యాయి. గత దశాబ్దంలో పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయి. కేంద్రంలోని ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా, తమ భావజాల స్ఫూర్తితో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి తీవ్ర విఘాతం కలిగించడంతో కేంద్ర--రాష్ట్ర సంబంధాలలో ఇబ్బందికరమైన అసమతుల్యతలు నెలకొన్నాయి. ఆర్థిక వ్యవహారాలలో, పాలనాపరమైన విషయాలలో అధికారాల కేంద్రీకరణ మరింతగా పెరిగింది. రాష్ట్రాలను సమాన భాగస్వాములుగా కాకుండా మునిసిపాలిటీల స్థాయి పాలనా విభాగాలుగా పరిగణించే ధోరణులు పెరిగిపోయాయి. దేశ పాలనలో సమాఖ్య స్ఫూర్తి బాగా క్షీణించిపోయింది.'తనలో భాగంగా ఉన్న రాష్ట్రాలను పూర్తిగా విశ్వసించే, వాటి సమ భాగస్వామ్యాన్ని గౌరవించే, స్థానిక ప్రభుత్వాలకు సాధికారత కల్పించే సమాఖ్య వ్యవస్థ దేశ సార్వభౌమత్వాన్ని బలహీనపరచదు; ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢమూ, విశాలమూ చేస్తుంది' అని జస్టిస్ కురియన్ కమిటీ నివేదిక పేర్కొంది. అటువంటి సమాఖ్య వ్యవస్థ సమైక్యంగా సుస్థిరంగా ఉండడమనేది 'ఆదేశించడం కాకుండా ఏకాభిప్రాయ సాధనతో నిర్ణయాలు తీసుకోవడం వల్ల, భాష మొదలైన విషయాలలో ఆధిపత్యానికి ఆస్కారం లేకుండా సంప్రదింపులతో సర్దుబాట్లు చేసుకోవడం వల్ల, అధికారాల కేంద్రీకరణతో కాకుండా వాటి సూత్రబద్ధ పంపిణీతో సాధ్యమవుతుందని' జస్టిస్ కురియన్ నివేదిక పేర్కొంది. కేంద్ర--రాష్ట్ర సంబంధాలపై ఏ భావి సంభాషణ అయినా ఈ అవగాహనతోనే ప్రారంభమవ్వాలి.భారత సమాఖ్యవాదం పాలనా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల శాసన, పాలనా అధికారాలలో జోక్యం చేసుకుంటోందని, ఆర్థిక రంగంలో కూడా అదే ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని జస్టిస్ కురియన్ నివేదిక వాదించింది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు వివిధ రంగాలలో సంస్కరణలు తక్షణావశ్యకమని అభిప్రాయపడింది. ముందుగా రాష్ట్రాల సరిహద్దులను మార్చడం అంటే రాష్ట్రాల ప్రాదేశిక పునర్వ్యవస్థీకరణలో కేంద్ర ప్రభుత్వ అధికారాలకు పరిమితి ఉండాలని, రాజ్యాంగాన్ని సవరించడంలో రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్రం నిర్ణయాలు తీసుకోకూడదని ఆ నివేదిక స్పష్టం చేసింది. ఆర్థిక రంగంలో 1991 ఆర్థిక సంస్కరణలతో పోల్చదగిన స్థాయిలో కేంద్ర--రాష్ట్ర సంబంధాలలో సమతుల్యతను పునఃసాధించాలని జస్టిస్ కురియన్ కమిటీ నివేదిక కోరింది. విద్యను ఉమ్మడి జాబితా నుంచి తొలగించి మళ్లీ రాష్ట్ర జాబితాలో చేర్చాలని, రాష్ట్రాల అధికార పరిధిలోని ఆరోగ్య భద్రత, వ్యవసాయం తదితర రంగాలలో కేంద్ర ప్రభుత్వ చొరబాటును అడ్డుకోవాలని కూడా జస్టిస్ కురియన్ కమిటీ పేర్కొంది. రాజకీయ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి గవర్నర్లు తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో పక్షపాత వైఖరితో నిర్ణయాలు తీసుకోవడాన్ని అడ్డుకునేందుకు రాజ్యాంగబద్ధమైన చర్యలు చేపట్టాలని సూచించింది.

రాజకీయ ప్రాతినిధ్యం పునర్వ్యవస్థీకరణపై ప్రతిపాదనలు 'ఒకే దేశం--ఒకే ఎన్నిక' భావనను నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. ఇది పూర్తిగా సబబే. ప్రజనన రేట్లు స్థిరీకృతమయ్యే దాకా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను వాయిదా వేయాలని జస్టిస్ కురియన్ కమిటీ సూచించింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధికార సమతుల్యత ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను శాశ్వతంగా నిలిపివేయాలి. కేంద్రం--రాష్ట్రాల ఆర్థిక సంబంధాలపై విపులంగా సమీక్ష జరిగింది. వస్తు సేవల పన్ను వ్యవస్థ సమాఖ్యవాదాన్ని దెబ్బతీసిందని కురియన్ కమిటీ అభిప్రాయపడింది. ఆ పరోక్ష పన్నుల వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు ప్రస్తుత పద్ధతులకు పలు ప్రత్యామ్నాయాలను సూచించింది.

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటెర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని... దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు కేంద్రమంత్రి. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## మండలిలో సోము వీర్రాజుపై దాడికి వైకాపా సభ్యుల యత్నం

మొదటి పేజీ తరువాయి

మంత్రి సమాధానం పూర్తవడంతో తర్వాత ప్రశ్నకు మండలి ఛైర్మన్ అవకాశం కల్పించారు. దీంతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు యత్నించారు.

ఈ క్రమంలో ఆయన పైకి ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన కొందరు సభ్యులు దూసుకెళ్లారు. తాము నిరసన తెలుపుతుంటే మైక్ ఎందుకు తీసుకున్నారంటూ వీర్రాజుపై దాడికి యత్నించారు. సోము వీర్రాజుకు మద్దతుగా మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెళ్లి అడ్డుకున్నారు. ఉద్రిక్త వాతావరణం మధ్య సభను మండలి ఛైర్మన్ మోషేనురాజు కాసేపు వాయిదా వేశారు.

## వాయుసేన విన్యాసాలు.. 'ప్రచండ్'లో ప్రయాణించనున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

అనంతరం భారత్- పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని పోఖ్రాన్‌లో వైమానిక దళం ఆధ్వర్యంలో 'వాయు శక్తి' పేరిట నిర్వహించనున్న విన్యాసాలను వీక్షించనున్నారు.

ఎల్‌సీహెచ్ 'ప్రచండ్' అనేది స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి యుద్ధ హెలికాప్టర్. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) దీన్ని తయారుచేసింది. 2022 అక్టోబరులో వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. ఎడారుల నుంచి పర్వతాల వరకు విభిన్న ప్రాంతాల్లో దీన్ని నడపొచ్చు. 5,000 మీటర్ల పైన ఎత్తులోనూ ఎగరగలదు. ముఖ్యంగా పర్వత ప్రాంత సరిహద్దుల వెంట మోహరింపునకు ఇది అనుకూలంగా ఉంటుంది. అధునాతన ఏవియానిక్స్, స్టెల్త్ ఫీచర్లు, రాత్రి వేళల్లోనూ దాడులు చేయగల సామర్థ్యం దీని సొంతం. క్షిపణులు, రాకెట్లు, 20 ఎంఎం గన్ వంటి ఆయుధాలను ప్రయోగించవచ్చు.

రాష్ట్రపతి ముర్ము (ణతీశీబజూఖఎఱ వీబతీఎబ) 2023 ఏప్రిల్‌లో అస్సాంలోని తేజ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. గతేడాది అక్టోబరులో అంబాలాలో రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. వాయుసేనకు చెందిన రెండు వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. గతేడాది డిసెంబరులో కర్ణాటకలోని కార్వార్ తీరంలో కల్వరి శ్రేణి జలాంతర్గామి 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్'లో ప్రయాణించారు.

## ఇంటికో డీసీఎం పంపి కూలగొడతారా?: ఈటల

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఖమ్మంలో ఇంటికో డీసీఎం పంపి కూలగొడుతున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. కానీ, రాష్ట్రంలో పెద్దలు రూ.వేల కోట్ల భూములు ఆక్రమించుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ వద్ద 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకుంటే పట్టించుకునే పరిస్థితి లేదని ఆక్షేపించారు. " మూసీ ప్రక్షాళన పేరుతో వందల ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు.. కూలగొడుతున్నారు. మధుపార్క్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న ప్రజల ఆవేదన ప్రభుత్వానికి అర్థం కావడం లేదా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లవుతున్నా పేదలకు భూములు, ఇళ్లు ఇవ్వకుండా ఉన్నవాటిని కూలగొడుతున్నారు. ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే ఇవ్వాలి. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో గాంధీ పార్క్ కట్టుకోవాలి. ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ మందులు, బకాయిలకు, డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెప్పి.. రూ. వేల కోట్లు పెట్టి గాంధీ పార్కు కడతామంటున్నారు. తెలంగాణలో ఏం జరుగుతోందో రాహుల్ గాంధీ తెలుసుకోవాలి. ఇక్కడి దుర్మార్గాలను ఆపాలి. లేదంటే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారు" అని ఈటల అన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

మొదటి పేజీ తరువాయి

తుర్కియే అధ్యక్షుడు ఎర్దొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

# గంగా-కావేరి

## అనుసంధానం నా ప్రగాఢ ఆకాంక్ష: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులది. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపాకి భయమెందుకు?: పయ్యావుల

మొదటి పేజీ తరువాయి

"స్టేట్‌మెంట్ ఇస్తామని మేము ముందే చెప్పాం. లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంత సమయమైనా చర్చకు అనుమతించండి. అర్ధరాత్రి వరకు చర్చ కొనసాగించినా మాకు ఇబ్బంది లేదు. వినేందుకు కూడా ఓపిక లేనప్పుడు ప్రశ్నలు ఎందుకు అడగాలి. చర్చకు వైకాపా సభ్యులు ఎందుకు భయపడుతున్నారు" అని ప్రశ్నించారు. సభ్యుల నినాదాల మధ్యే సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేను రాజు ప్రకటించారు.

వైకాపా సభ్యులకు చర్చపై ఆసక్తి లేదు: పయ్యావుల

" వైకాపా సభ్యులకు చర్చపై ఎలాంటి ఆసక్తి లేదు. చర్చ చేపట్టాలని శాసనసభకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి వైకాపా సభ్యుల నోటీసుపై చర్చ చేపట్టింది. బీఏసీలో వైకాపా లేవనెత్తిన అంశాలపైనే చర్చ పెడతామని చెప్పాం. శాంతిభద్రతలు, వ్యవసాయం, నీటిపారుదల, తిరుమల లడ్డూపై చర్చకు సిద్ధమయ్యాం. శాసనభలో ప్రతిపక్షం లేకపోయినా బీఏసీలో లేవనెత్తిన అంశాలపై చర్చించాం. తిరుమల లడ్డూ అంశంపై వాస్తవాలు ప్రజలకు చెప్పాలనేది మా ఉద్దేశం. లడ్డూ అంశంపై స్వల్పకాలిక చర్చకు అవకాశం ఇవ్వాలని ధూళిపాళ్ల లేఖ రాశారు. ప్రతిపక్షం లేకపోయినా సంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తున్నాం. తిరుమల లడ్డూ అంశంపై వైకాపా ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. వైకాపా సభ్యులకు అల్లరి కావాలి..అందుకే సభలో చర్చ జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మీడియా పాయింట్ వద్ద మంత్రి పయ్యావుల తెలిపారు.

## రాయలసీమకు నిజమైన ద్రోహి జగనే: మంత్రి నిమ్మల రామానాయుడు

మొదటి పేజీ తరువాయి

**అధికారంలో ఉన్నప్పుడు వైకాపా పట్టించుకోలేదు**

వైకాపా ఆరోపణలను మంత్రులు నిమ్మల రామానాయుడు (చీఱఎఎaశ్రీa =aఎaఅayబసబ), పయ్యావుల కేశవ్ తిప్పికొట్టారు. జగన్ సీఎంగా ఉండగానే ఆ ప్రాజెక్టును ఎన్జీటీ ఆపిందని.. జరిమానా కూడా విధించిందని నిమ్మల గుర్తుచేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ప్రాజెక్టు గురించి కనీసం పట్టించుకోలేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి నిజమైన ద్రోహి జగన్ అని.. ఆయన్ను నిలదీయకుండా తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వైకాపా హయాంలోనే సీమలోని ప్రాజెక్టులన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ఆ ప్రాంతానికి నీరిచ్చేందుకు ఒక్క ప్రాజెక్టునూ జగన్ చేపట్టలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం సాగునీటి కోసం కాదు.. తాగునీటి కోసమని వైకాపా ప్రభుత్వం 2023 ఆగస్ట్ 18న జీవో నంబర్ 364 సహా అఫిడవిట్ ఇచ్చిన విషయాన్ని నిమ్మల సభ దృష్టికి తీసుకొచ్చారు.

**అప్పుడు హరీశ్‌రావు ఏం చెప్పారో తెలుసుకోండి..**

మంత్రి సమాధానంపై మండలి ప్రతిపక్ష నేత బొత్స సహా వైకాపా సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై ఎక్కడా సమాధానం ఇవ్వలేదంటూ నిరసన తెలిపారు. దీంతో సభను మండలి ఛైర్మన్ కాసేపు వాయిదా వేశారు. అనంతరం మళ్లీ సభ ప్రారంభయ్యాక గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుపై ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అయితే రేవంత్ వ్యాఖ్యలపై మంత్రి సమాధానానికి వైకాపా సభ్యులు పట్టుబట్టారు. ఈక్రమంలో బొత్స సత్యనారాయణ, మంత్రుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 2020లో ఎన్జీటీకి వెళ్లి రాయలసీమ ఎత్తిపోతలను తామే ఆపామని బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారని మంత్రి నిమ్మల అన్నారు. అప్పటి సీఎం జగన్‌తో తెలంగాణ సీఎం కేసీఆర్ మాట్లాడటంతో ప్రాజెక్టు ఆగిందని హరీశ్‌రావు స్పష్టం చేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మంత్రి సమాధానంపై బొత్స అసంతృప్తి వ్యక్తంచేయగా.. మంత్రి పయ్యావుల ఘాటుగా స్పందించారు. రాయలసీమ లిఫ్ట్ విషయంలో తప్పంతా వైకాపా ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆ ప్రాజెక్టును ఆపి తప్పు చేసిందెవరో ఆ పార్టీ సభ్యులు తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను వైకాపా ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. సభలో గందరగోళం చెలరేగడంతో మండలి ఛైర్మన్ సభను కాసేపు వాయిదా వేశారు.౦

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ.. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా

మొదటి పేజీ తరువాయి




సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం. హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

# విద్యతో పాటు సంస్కారం నేర్పించడమే తమ లక్ష్యం

## – ప్రిన్సిపాల్ వెంకటయ్య

**జహీరాబాద్, భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 26:**
నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ పాఠశాల కొనసాగుతుందని స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మరెల్లి వెంకటయ్య వ్యాఖ్యనించారు. పాఠశాలలో గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈరోటు చేసిన



సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత మైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ క్రమంలోనే విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. చదువు జ్ఞానాన్ని నేర్పిస్తే సంస్కారం ఆదర్శమైన జీవితానికి నడక నేర్పిస్తుందని ఉద్బోధించారు. ఈ స్వయంపాలన దినోత్సవంలో జిల్లా విద్యాశాఖాధికారిగా ఎం. వైష్ణవి, మండల విద్యాధికారిగా డి. పూజ, ప్రిన్సిపాల్ గా ఎస్.తుల్జారాం, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులను నిర్వర్తించారు. అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మాణిక్యమ్మ,నాగలక్ష్మి, శివశంకర్, నర్సింలు, అరుణ, స్వరూప, మందాకిని, అనిత, సువర్ణ, సోని, లక్ష్మి, రాజేశ్వరి లు పాల్గొన్నారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా కొనసాగిన ఈ స్వయం పాలన దినోత్సవంలో పోషకులు సైతం తమ చిన్నారులను హోదాకు తగ్గట్టుగా వేషధారణ చేసి పంపడం ఆహుతులను ఆకట్టుకొంది.

# వీర సావర్కర్ కు భారతరత్న ఇవ్వాలి
# విహెచ్ పీ నేత పగుడాకుల బాలస్వామి

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**
దేశ స్వాతంత్ర ఉద్యమంలో వినాయక్ దామోదర్ సావర్కర్ త్యాగం అజరామరమని, ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు.
సావర్కర్ ధైర్యం అసమానమని, బ్రిటిష్ ప్రభుత్వ తీరును తిరస్కరించి తిరుగుబాటు చేసిన మహోద్యమకారుడు అన్నారు. గురువారం సావర్కర్ 61వ వర్ధంతి సందర్భంగా కాచిగూడ చౌరస్తాలోని వీర సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి విశ్వహిందూ పరిషత్ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. కొంతమందికి సావర్కర్ పేరు ఉంటే అసహనం పుట్టుకొస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కొదమసింహాల్లా పోరాడిన వీరుల్లో వీరసావర్కర్ పోరాటపటిమ అగ్రస్థానంలో ఉంటుందని చెప్పారు. అలాంటి సావర్కర్ భారత జాతి సంపద అని చెప్పక తప్పదన్నారు. కానీ సావర్కర్ త్యాగాన్ని చిన్నదిగా చేసి చూపడం, ఆయన గౌరవాన్ని తగ్గించే కుట్ర చేసేందుకు నేడు కొంతమంది పోటీ పడుతున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినవారికి ఆకుల్లో , కాని వారికి కంచాల్లో.. వడ్డించినట్లు దేశ చరిత్రను కొంతమంది పక్షపాతంగా చరిత్రలోకి ఎక్కించారని విమర్శించారు. ఎవరు అవునన్నా కాదన్నా సావర్కర్ విప్లవానికి ప్రేరణ అన్నారు. "ప్రతి భారతీయుడిలో స్వాభిమానం, విప్లవ జ్వాలను రగిలించిన నిప్పురవ్వ" అని వివరించారు. ఆయన త్యాగం, అనుభవించిన చిత్రహింసలు, చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ధైర్యానికి నిలువెత్తు సాక్ష్యం అని, తల్లి భారతి వైభవం కోసం కాలాపాని జైలులో కాలరాత్రులు గడిపిన స్ఫూర్తి ప్రదాత పని సావర్కర్ సేవలను కొనియాడారు. స్వాభిమానం, స్వావలంబనలో జాతి వైభవానికి వెలుగు రేఖ సావర్కర్ అని చెప్పాను. అలాంటి మహనీయుడికి భారతరత్న అవార్డు ఇవ్వడం సముచితం అని బాలస్వామి స్పష్టం చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డును ప్రధానం చేసి, సావర్కర్ చరిత్ర నేటి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం తప్పనిసరి అని చెప్పారు. ఏది ఏమైనా నేటి తరం యువతకు, విద్యార్థులకు సావర్కర్ పోరాట పటిమ, దేశభక్తి, త్యాగానికి గుర్తుగా భారతరత్న ఇచ్చి సత్కరించాలని బాలస్వామి అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఘనపురం రాఘవేంద్ర గౌడ్, అఖిలేష్, అనిల్, ధీరజ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో శతక్ సినిమా ప్రదర్శన...

## – పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మాతృభూమికి సేవ చేస్తూ సాగించిన సంఘ్ ప్రయాణాన్ని ఆవిష్కరించే 'శతక్' చలనచిత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ స్వయం సేవకులు, బిజెపి కార్యకర్తల కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక షోను కూకట్ పల్లి 'వై' జంక్షన్‌లోని "లేక్ షోర్ మాల్" లో వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గంలోని సంఘ సేవకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సమిష్టిగా "నమస్తే సదా వత్సలే " అంటూ ప్రార్థన చేశారు.





ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం మరియు సామాజిక సేవకు అంకితభావంతో శతాబ్ద కాలంగా నిరంతరం సేవలందిస్తోందని అన్నారు. "వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం" అనే లక్ష్యంతో సంఘ్ చేసిన కృషి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# వివేకానంద నగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వెబ్సైట్ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు కోసూరి రామకృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో ఆలయ పాలక మండలి సభ్యులు భక్తుల సమిష్టి కృషితో రూపొందించిన ఆలయ వెబ్‌సైట్‌ను వివేకానంద నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కరకమలములచే ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఆలయానికి సంబంధించిన అన్ని వివరాలను భక్తులకు సులభంగా



అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్ ద్వారా పూజా కార్యక్రమాల వివరాలు, ఉత్సవాల తేదీలు, ప్రత్యేక సేవల సమాచారం, ఆన్‌లైన్ సేవలు, విరాళాల వివరాలు తదితర సమాచారం భక్తులకు సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.
అలాగే దేశ విదేశాలలో ఉన్న భక్తులు కూడా ఈ వెబ్‌సైట్ ద్వారా ఆలయ కార్యక్రమాలను తెలుసుకొని సేవల్లో భాగస్వాములు కావచ్చని అన్నారు. భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని వడ్డేపల్లి పిలుపునిచ్చారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో కొలువుదీరిన శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామ స్వామి ఆలయంలో నూతన శిలామయ ఆలయ యంత్ర మూలవిరాట్, గోదాదేవి, వాయు లింగ గణపతి, గరుడ విగ్రహం, నవగ్రహాలు, శిలా ధ్వజస్తంభం, పరివార దేవతాది,విమానశిఖర కలశ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించిన పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామివార్ల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని దివ్య దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందించినందుకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించి వేదాశీర్వచనాలతో ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కేంద్రబిందువులని, భక్తి భావనతో సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర నగర్ కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముసపేటలో ఘనంగా ధ్వజస్థంభ ప్రారంభోత్సవ వేడుకలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ధ్వజస్థంభ ప్రారంభోత్సవానికి జనసేన నాయకులు పండుగ సూర్య, పండుగ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రభుచైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ చక్రవర్తి ప్రత్యేక పూజలు

**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి/బిక్కవోలు):**
బిక్కవోలు శ్రీ గోలింగేశ్వర సుబ్రహ్మణ్య కుమార స్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం లో రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ వి ఎస్ కే చక్రవర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం కుటుంబ సమేతంగా విచ్చేసిన చక్రవర్తి కి ఆలయ మర్యాదలతో స్వాగతం



పలికారు. చక్రవర్తిని తాహసిల్దార్ సత్య కృష్ణ, ఎస్ ఐ రవిచంద్ర, పాలచర్ల శివప్రసాద్ చౌదరి, జనసేన నేత రావాడ నాగు గొర్రెల త్రిమూర్తులు, చాగంటి సాయిబాబా రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# వేడుకగా రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్ కుమార్తె వివాహం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**
రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ – మధుమతి మున్నూరి దంపతుల కుమార్తె శ్రేయ వివాహం కీ.శే. కంఠం విశ్వేశ్వర రావు వాణిశ్రీ దంపతుల కుమారుడు పృధ్వితో గురువారం హైదరాబాద్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్స్ లో ఘనంగా జరింది. వివాహ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, మున్నూరుకాపు కుల సంఘాల ప్రతినిధులు, కుల



ప్రముఖులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ కాసుల వినోద్, కుటుంబ సభ్యులు, కొండూరు వినోద్ కుమార్, బంధు మిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పసిపాప మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి



**భారతీయ వెలుగు, కాచిగూడ, ఫిబ్రవరి 26:**
ఇటీవల నాగర్ కర్నూల్ లో జరిగిన అత్యంత విషాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి పసిపాప కుటుంబానికి రూ. ఒక కోటి ఎక్స్ గ్రెసియా ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ జాతరలో 2 నెలల పసిపాప మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైందని, అయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టి నట్లుగా లేదని ధ్వజమెత్తారు. మల్లన్న జారతకు సరియైన పోలీసుల భద్రత లేకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. అభం, శుభం తెలియని 2 నెలల పసిపాప మృతి జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ నిందితులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, పసిపాప మృతికి బాధ్యులైన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మణ్ రావు

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**



శ్రీమతి మొలుగు రాణి – శ్రీ మొలుగు సతీష్ కుమార్ ల కుమార్తె విశ్వని, శ్రీమతి సౌరల వీణ – శ్రీ బ్రహ్మానందం ల కుమారుడు సాయి నిషాంత్ ల వివాహ వేడుక గురువారం నారపల్లి రుద్ర కన్వెన్షన్ లో జరిగింది. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ శుభ సందర్భంగా.. లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ యాదవ్, అనిత, కిరణ్, దీక్షిత, తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన వధూవరులను సంతోషకరమైన, సంపన్నమైన మరియు సామరస్యపూర్వకమైన వివాహ జీవితం కోసం ఆశీర్వదించారు.

# అమర వీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ మరియు బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 26**





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గము, జహీరాబాద్ మండలం, హోతి (బి) గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గౌరవనీయులు శ్రీ దాసరి మచ్చేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్ 16 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి వారి తల్లిదండ్రులను మరియు కుటుంబ సభ్యులు సిరిసిగా జగన్ ,సిరిసిగా శ్రీనివాస్ లను సన్మానించిన ఉమ్మడి మెదక్ జిల్లా డి.సి.ఎమ్ చైర్మన్ శివ కుమార్ ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు విజయ్ కుమార్ ,పెంటా రెడ్డి జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి , ఝరా సంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం,మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్ , సర్పంచులు గోవర్ధన్ రెడ్డి ,భీం రావ్ ,శ్రీనివాస్ ,అరుణ్ కుమార్ మాజీ సర్పంచులు.జగదీశ్ ,చిన్న రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి ,కరుణ్ రాజ్ ,మండల బిసి ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు అమీత్ కుమార్ ,హీరు రాథోడ్ హోతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.పర్వేజ్ పటేల్ ,ఉప సర్పంచ్ నాగ లక్ష్మి విష్ణు,నాయకులు ప్రసాద్ రవి ,మహమూద్ సాబ్ ,ప్రభు ,ఖలీల్ ,సాలోమన్ ,కుమార్ ,రాజేందర్ ,చింటూ , రాజు , తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నూతన మేయర్ ఏకగ్రీవం..

» కొత్త మేయర్ దేవరకొండ సుజాత..!

**భారతీయ వెలుగు/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**






నెల్లూరు నగర కార్పొరేషన్ నూతన మేయర్ గా దేవరకొండ సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 40వ డివిజన్ కార్పొరేటర్ రూప్ కుమార్ యాదవ్.. దేవరకొండ సుజాత పేరును ప్రతిపాదించగా.. మిలిగిలిన కార్పొరేటర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోటీ లేకపోవడంతో ప్రిసైడింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు.. 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతను నెల్లూరు కార్పొరేషన్ మేయర్ గా అధికారికంగా ప్రకటించారు.

నూతన మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ సుజాతకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో మేయర్ గా సుజాత ఎంపికయ్యారని చెప్పారు. ఇప్పటికే టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధిలో దూసుకెళ్తోందని అన్నారు. మరింతగా నెల్లూరు కార్పొరేషన్ ను ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు.

# కూకట్పల్లిలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమశీ ప్రారంభం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**





కూకట్పల్లి లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ సమీపంలోని సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. "జనసేన ఉద్యమి" కార్యక్రమం ద్వారా పార్టీకి కట్టుబడి పనిచేసే క్రియాశీలక సభ్యులను తయారు చేసి గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బలమైన సంస్థాగత నిర్మాణం చేయడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జనసేన సాదక్ బాధ్యతలు వారి పాత్ర ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సభ్యత్వం ద్వారా ఉద్యమిలను పార్టీ లోకి ఆహ్వానించి పార్టీనీ బలోపేతం చెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు,ప్రభు చైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

» గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులు మేడలా అభిలాష్ గౌడ్

**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 26:**



కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులు మేడలా అభిలాష్ గౌడ్ డిమాండ్ చేశారు. మేడలా అభిలాష్ మాట్లాడుతూ అగ్రకుల అహంకారంతో బీసీ దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కుల దురంకార హత్యలు జరగకుండా బీసీ ఎస్సీ ఎస్టీలపై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలని మేడలా అభిలాష్ గౌడ్ డిమాండ్ చేశారు.

బీసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచి గారి ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా కోటి రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని అన్నారు. కుమ్మెర కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరినీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర బీసీ సంఘం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు విశాల్ మోహన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు లో మాజీ సీఎం: జగన్.



**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా..**

నెల్లూరులో వైసీపీ అధినేత జగన్ పర్యటించారు. కనుపర్తిపాడు VPR కన్వెనస్థానిక్గానూ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆయన ప్రత్యేక హెలికాప్టర్ లో ల్యాండ్ అయ్యారు. అక్కడినుంచి రోడ్డు మార్గంలో కల్యాణమండపం వద్దకు చేరుకొని,స్కిల్ డెవలప్మెంట్ మాజీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ నేత కొండూరు అజయ్ రెడ్డి (రైల్వే కోడూరు) కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్ గారు.

విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు సిద్దు సుష్మా, ప్రతుల్య రెడ్డి లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతరం, తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకొని జగన్ బెంగళూరుకి పయనమయ్యారు.

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్హెచ్ఆర్సి

నాగర్కర్నూల్లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్కర్నూల్ పోలీసు స్టేషన్కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

## ఏఎస్ పేట దర్గాలో ఘనంగా అమ్మాజాన్ నెలవారీ ఫాతెహా.. భక్తుల జన సందోహం!



**భారతీయ వెలుగు /శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా / అనుమసముద్రం పేట.**

నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అనుమసముద్రంపేటలోని శ్రీ హజరత్ క్వాజా నాయబ్ రసూల్ మరియు అమ్మాజాన్ వారి దర్గాలో బుధవారం అమ్మాజాన్ వారి నెలవారీ ఫాతెహా (చదివింపుల కార్యక్రమం) అత్యంత వైభవంగా జరిగింది.

దర్గా ఏడవ తరం వంశపారంపర్య పీఠాధిపతి షా గులాం నక్షబంద్ హఫీజ్ పాషా గారి పర్యవేక్షణలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గారు దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించి, ఆశీస్సులు అందజేశారు.

అనంతరం వంశపారం పర్య పీఠాధిపతి గారైన షా గులాం నక్షబంద్ హఫీజ్ పాషా గారు మాట్లాడుతూ ప్రతీ నెలలో చాంద్ కి సాత్ (నెలపొడుపు ఏడవ రోజున) అమ్మాజాన్ వారి నెలవారి ఫాతిహా మరియు చాంద్ కి పచ్చేస్ రోజున (నెలపొడుపు 25వ రోజు) శ్రీ హజరత్ ఖాజా నాయాబే రసూల్ స్వామి వారి ఫాతేహా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులతో పాటు జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులందరికీ దర్గా ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## హైకోర్టు న్యాయమూర్తి కూతురు వివాహంలో పాల్గొన్న గొట్టిముక్కల పాండురంగ రావు

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



హైదారాబ్ లోని నార్సింగ్ కన్వెన్షన్ లో తెలంగాణ హైకోర్టు లో న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యత చేస్తున్నటువంటి జస్టిస్ లక్ష్మణ్ మున్నూరి కూతురు వివాహం సందర్బంగా నూతన వధూవరులను ఆశీర్వధించిన సినీ నిర్మాత, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల పాండురంగ రావు.

## విద్యుత్ సరఫరాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది

లైన్మెన్ల నియామకంపై ఏపీ శాసనమండలిలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మండలి సభ్యులు, ఆలపాటి రాజా, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం క్షేత్ర స్థాయి సిబ్బంది చాలా అవసరమని తెలిపారు. క్షేత్రస్థాయి విద్యుత్ అవసరాల కోసం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్లో నియమించుకున్నామని వివరించారు. 18 వేల మంది మూడు డిస్కంల పరిధిలో వివిధ పద్ధతుల్లో నియామకమై పని చేస్తున్నారని అన్నారు. 5580 మంది ఎనర్జీ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ఇచ్చి వారి సర్వీసులను ఉపయోగించుకుంటామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఏఈల కొరతపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా ఫీడర్ బైఫరికేషన్ చేసి వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ ఇస్తామని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల కోసం సుమారు రూ. 8 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 70 శాతం ఆర్డీఎస్ఎస్ పనులు ఇప్పటికే పూర్తి చేశామని వివరించారు. ఏప్రిల్ నాటికి వంద శాతం ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో తుఫానులను తట్టుకునేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ నిర్మిస్తున్నామని వెల్లడించారు. వరదల సమయంలో డిస్కంలకు అతీతంగా సిబ్బంది పని చేసి అంతరాయాలు లేకుండా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

## అవన్నీ స్వామి సమేత కోదండరామ స్వామి ఆలయంలో పూజలు చేసిన మాధవరం అభిలాషరావు



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి సమేత కోదండ రామాలయం పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన సీనియర్ నాయకులు మాధవరం అభిలాష్ రావు పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ్మోహన్రావు, అనిల్ రావు లక్ష్మణ్ తదితరులు

## నేడు శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధన స్వామి వార్షిక కళ్యాణం



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**

అనపర్తి పాత ఊరులో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి (విష్ణాలయం) వార్షిక కళ్యాణము వైఖానస ఆగమం ప్రకారం తాడి వెంకట మహేష్ రెడ్డి సుమ దంపతులతో అత్యంత వైభవంగా నిర్వహించబడునని కార్యనిర్వహణాధికారి,ఆలయ కమిటీ, అర్చకులు వేదాంతం సాయి తేజ తెలిపారు.పాల్గుణ శుద్ధ ఏకాదశి శుక్రవారం(నేడు) సాయంత్రం 6 గంటలకు నిర్వహించే వార్షిక కల్యాణ మహోత్సవంలో భక్తులంతా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మండలిలో మంత్రులను అడ్డుకున్న వైసిపి

వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కౌన్సిల్లో వైసీపీ సభ్యులు అనేక నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం సమాధానం చెబుతుంటే అడ్డుకుంటున్నారన్నారు. బడ్జెట్ సెషన్ అంతా గాలికి వదిలేసి చర్చ జరగకుండా చేశారని విమర్శించారు. ప్రశ్నోత్తరాలు కూడా జరగకుండా అడ్డుకున్నారని అనురాధ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ను సమాధానం ఇవ్వనీయకుండా నియంతలా ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26**

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్ఛాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ని కలిసిన టి-పిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26**



హనుమకొండ నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, టి-పిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ కలెక్టర్‌గా నియామకం కావడం మాకు చాలా సంతోషం అని, అలాగే జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా అదనపు భాద్యతలు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం నగర ప్రజలకు, హన్మకొండ నూతన కలెక్టర్ గా మీరు రావడం హన్మకొండ ప్రజలు అదృష్టవంతులని, చాలా రోజుల తర్వాత ఒక మంచి కలెక్టర్ చిరునవ్వులతో ప్రజలతో మమేకమై వారి సమస్యలను సావధానంగా అర్థం చేసుకుని వాటిని పరిష్కార చేయడం మీకు సాటి రాలేరన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మణ్ రావు

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 26**



మొలుగు రాణి - శ్రీ మొలుగు సతీష్ కుమార్ ల కుమార్తె విశ్వని, సౌరల వీణ - శ్రీ బ్రహ్మానందం ల కుమారుడు సాయి నిషాంత్ ల వివాహ వేడుక గురువారం నారపల్లి రుద్ర కన్వెన్షన్ లో జరిగింది. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ శుభ సందర్భంగా.. లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ యాదవ్, అనిత, కిరణ్, దీక్షిత, తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన వధూవరులను సంతోషకరమైన, సంపన్నమైన మరియు సామరస్యపూర్వకమైన వివాహ జీవితం కోసం ఆశీర్వదించారు.

# వరంగల్ కోర్టు కు బాంబు బెదిరింపు

- తనిఖీలు చేపట్టిన బాంబ్ స్క్వాడ్

**భారతీయ వెలుగువరంగల్, ఫిబ్రవరి 26**



వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి,భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.బాంబ్ స్క్వాడ్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ బృందాలు కోర్టు ఆవరణలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి.ప్రతి గది,పార్కింగ్ ప్రదేశం మరియు పరిసర ప్రాంతాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.అధికారులు అనుమానాస్పద వస్తువుల కోసం గాలింపు,కొనసాగిస్తున్నారు.బెదిరింపు కాల్ ఎక్కడి నుండి వచ్చిందనే అంశంపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పాలకుర్తి లో కంప్యూటర్లను పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26**

పాలకుర్తి మండల కేంద్రంలోని మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించిన కంప్యూటర్లను స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను ప్రారంభించామని, పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, డిజిటల్ సౌకర్యాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యను బలోపేతం చేసినప్పుడే ప్రభుత్వాలు మరింత బలపడతాయని స్పష్టం చేశారు. డిజిటల్ యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అత్యంత అవసరమని, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు కూడా ఆధునిక సాంకేతిక విద్య అందుబాటులోకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాలలకు కంప్యూటర్లు అందించడం



అభినందనీయమని, దీనివల్ల విద్యార్థుల్లో కంప్యూటర్ నైపుణ్యాలు పెరిగి భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టిన ఇన్ఫోసిస్ యాజమాన్యాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, డిజిటల్ సౌకర్యాల విస్తరణకు కృషి చేస్తోందని, ప్రతి పాఠశాలలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఇన్ఫోసిస్ ప్రతినిధులు మరియు మండల కేంద్రంలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రజక కులస్తులపై దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి!

- ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు , కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

**భారతీయ వెలుగుబ్యూరో, ఫిబ్రవరి 26**

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం ) గత వారం రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దాడి చేసి రెండు నెలల బాలికను బలి తీసుకున్న వారిని వారం రోజులు గా రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు , రాస్తారోకోలు జరిగిన కూడా అరెస్ట్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ... జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు.... జిల్లా అధ్యక్షులు ,కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రజక కుటుంబం పై దాడి చేసి రెండు నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి లను కఠినంగా శిక్షించాలని, రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం



చేసుకుని వెళ్ళగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని అడిగిన చంద్రకళ కుటుంబాన్ని బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతి కిరాతకంగా క్రూరశీగా కొట్టి చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులను సాంఘిక బహిష్కరణ చేయాలని వారు కోరారు. ఇట్టి నిందితులపై కేసు నమోదు చేయకుండా పక్షపాత ధోరణి అవలంబిస్తున్న అక్కడి పోలీసు అధికారులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా అక్కడి సీఐ ను స్థానిక విలేకరులు ఫోన్లో సంప్రదించగా బాధితుల పక్షాన మాట్లాడుకుండా, తలకు దెబ్బ తగిలిందని నిందితుల పక్షాన మాట్లాడారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు రాజు విజ్ఞప్తి చేశారు. భాధిత చంద్రకళ కుటుంబానికి ప్రభుత్వం రూ. ఇరవై లక్షల ఎక్సగ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాకలి ( రజక) సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు బస్వారాజు శంకర్, జాలిగాం శంకర్,ఉప్పరపల్లి రాజయ్య, తిరుపతి, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీర సావర్కర్ కు భారతరత్న ఇవ్వాలి

- విహెచ్ పీ నేత పగుడాకుల బాలస్వామి

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 26**

దేశ స్వాతంత్ర ఉద్యమం లో వినాయక్ దామోదర్ సావర్కర్ త్యాగం అజరామరమని, ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. సావర్కర్ ధైర్యం అసమానమని, బ్రిటిష్ ప్రభుత్వ తీరును తిరస్కరించి తిరుగుబాటు చేసిన మహోద్యమకారుడు అన్నారు. గురువారం సావర్కర్ 61వ వర్ధంతి సందర్భంగా కాచిగూడ చౌరస్తాలోని వీర సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి విశ్వహిందూ పరిషత్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. కొంతమందికి సావర్కర్ పేరు ఉంటే అసహనం పుట్టుకొస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కొదమసింహాల్లా పోరాడిన వీరుల్లో వీరసావర్కర్ పోరాటపటిమ అగ్రస్థానంలో ఉంటుందని చెప్పారు. అలాంటి సావర్కర్ భారత జాతి సంపద అని చెప్పక తప్పదన్నారు. కానీ సావర్కర్ త్యాగాన్ని చిన్నదిగా చేసి చూపడం, ఆయన గౌరవాన్ని తగ్గించే కుట్ర



చేసేందుకు నేడు కొంతమంది పోటీ పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినవారికి ఆకుల్లో , కాని వారికి కంచాల్లో.. వడ్డించినట్లు దేశ చరిత్రను కొంతమంది పక్షపాతంగా చరిత్రలోకి ఎక్కించారని విమర్శించారు. ఎవరు అవునన్నా కాదన్నా సావర్కర్ విప్లవానికి ప్రేరణ అన్నారు. "ప్రతి భారతీయుడిలో స్వాభిమానం, విప్లవ జ్వాలను రగిలించిన నిప్పురవ్వ" అని వివరించారు. ఆయన త్యాగం, అనుభవించిన చిత్రహింసలు, చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ధైర్యానికి నిలువెత్తు సాక్ష్యం అని, తల్లి భారతి వైభవం కోసం కాలాపాని జైలులో కాలరాత్రులు గడిపిన స్ఫూర్తి ప్రదాత పని సావర్కర్ సేవలను కొనియాడారు. స్వాభిమానం, స్వావలంబనలో జాతి వైభవానికి వెలుగు రేఖ సావర్కర్ అని చెప్పాను. అలాంటి మహనీయుడికి భారతరత్న అవార్డు ఇవ్వడం సముచితం అని బాలస్వామి స్పష్టం చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డును ప్రధానం చేసి, సావర్కర్ చరిత్ర నేటి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం తప్పనిసరి అని చెప్పారు. ఏది ఏమైనా నేటి తరం యువతకు, విద్యార్థులకు సావర్కర్ పోరాట పటిమ, దేశభక్తి, త్యాగానికి గుర్తుగా భారతరత్న ఇచ్చి సత్కరించాలని బాలస్వామి అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఘనపురం రాఘవేంద్ర గౌడ్, అఖిలేష్, అనిల్, ధీరజ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ-30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 26**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణలపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.

విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది.

# గాలేరు-నగరిపై మండలిలో వాదోపవాదాలు

- రాయసలీమ ఎత్తిపోతల ఎప్పటికి పూర్తి చేస్తారన్న బొత్స
- వినే ఓపిక ఉండాలని మంత్రి నిమ్మల ఎదురుదాడి

గాలేరు-నగరిపై చర్చలో అధికార, ప్రతిపక్షం మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గాలేరు నగరి ప్రాజెక్టుపై వైసీపీ సభ్యులు ప్రశ్న లేవనెత్తారు. వరద నీరు కేవలం 30 రోజులు మాత్రమే వస్తుందని.. జగన్ ప్రభుత్వం 3,825 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టుకు ఎంత బడ్జెట్ కేటాయించారని.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మూడోసారి వాయిదా అనంతరం ఏపీ శాసనమండలి తిరిగి మొదలైంది. రాయలసీయ నీటి ప్రాజెక్టులపైనే మండలిలో మరోసారి రచ్చ జరిగింది. గాలేరు నగరి ప్రాజెక్టు, రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయాలపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించగా మంత్రులు

సమాధానాలు ఇచ్చారు. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఇతర ఎత్తిపోతల పథకాలకు ఉన్న తేడా తెలుసుకుని ప్రశ్నలు అడగాలని సూచించారు. ధైర్యంగా వాకౌట్ చేయకుండా సమాధానాలు వినాలన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మరోసారి వివరాలు చెబుతానని మంత్రి తెలిపారు. సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకం అందరికీ అవసరమన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. ఈ పథకాన్ని ఎప్పటిలోగా ప్రారంభించి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ని ట్రిబ్యునల్ గొడవలు వచ్చినా ఆనాటి ప్రభుత్వం ముందుకు వెళ్లిందని బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పందిస్తూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన రోజే మాజీ మంత్రి హరీశ్ రావు కూడా మాట్లాడారని అన్నారు. 'జగన్‌తో మాట్లాడాం... అంతకుమించి ముందుకు వెళ్ళవద్దని జగన్‌కు చెప్పినట్లు బీఆర్ఎస్ నాయకులు చెప్పారు' అని తెలిపారు. తెలంగాణ రాజకీయ ప్రయోజనాల కోసం వారు మాట్లాడారని మంత్రి చెప్పారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ విషయంలో తప్పంతా వైసీపీదే అని ఆరోపించారు. ప్రాజెక్టును ఆపి తప్పు చేసింది ఎవరో వైసీపీ నేతలు తెలుసుకోవాలన్నారు. సభా సాక్షిగా రాయలసీమకు జగన్ సర్కారు ఏమీ చేయలేదని వైసీపీ సభ్యులు నిరూపించారని చెప్పారు. 'జగన్‌తో మాట్లాడి రాయలసీమ లిఫ్ట్‌పై తామే స్టే తెచ్చామని ఆనాటి ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు స్పష్టంగా చెప్పారు. ఈ విషయాన్ని తెలంగాణ శాసనసభ వేదికగా హరీశ్ రావు తెలిపారు' అని మంత్రి గుర్తుచేశారు. చేతకాని వైసీపీ దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని విమర్శించారు. ప్రాజెక్టు ఆపితే... చేతకాకుండా కోర్టుకు వెళ్లి అఫిడవిట్ వేస్తే దానికి తాము సమాధానం చెప్పాలా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజస్థాన్ లో విషాదం తొమ్మిదేళ్ల బాలికకు గుండెపోటు



భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26

రాజస్థాన్లో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తొమ్మిదేళ్ల బాలిక గుండెపోటుతో మృతి చెందింది. ఐదో తరగతి చదువుతున్న ఆ చిన్నారి స్కూల్ గ్రౌండ్‌లో సహచరులతో కలిసి ఆడుకుంటుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలింది. అక్కడే ఉన్న పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి బాలికను సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషాద ఘటన ఫిబ్రవరి 23న జరిగినప్పటికీ, తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇక మరింత కలిచివేసే విషయం ఏమిటంటే, ఇదే బాలిక అన్న కూడా నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించినట్లు సమాచారం. వరుసగా ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు మృతి చెందడంతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వైద్యులు బాలికకు గుండె సంబంధిత సమస్యలపై పరీక్షలు నిర్వహించారా అనే అంశం ఇంకా స్పష్టత రాలేదు.

# కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులు మేడలా అభిలాష్ గౌడ్



భారతీయ వెలుగు

హైదరాబాద్, ఫిబ్రవరి 26: కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులు మేడలా అభిలాష్ గౌడ్ డిమాండ్ చేశారు. మేడలా అభిలాష్ మాట్లాడుతూ.. అగ్రకుల అహంకారంతో బీసీ దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కుల దురంకార హత్యలు జరగకుండా బీసీ ఎస్సీ ఎస్టీలపై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలని మేడలా అభిలాష్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచి గారి ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా కోటి రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని అన్నారు. కుమ్మెర కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరనీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర బీసీ సంఘం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు విశాల్ మోహన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రకాళి బండ్ వద్ద రాకెట్ ప్రయోగం ట్రయల్ రన్

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భద్రకాళి బండ్ ప్రామినాడ్ వద్ద నిర్వహించనున్న “రుద్రమ--1” రాకెట్ ప్రయోగానికి ముందు ట్రయల్ రన్‌ను శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. గురువారం సాయంత్రం హనుమకొండ కుడా కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, విద్యా, కుడా, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రాకెట్ రూపకర్త శశాంక్ భూపతి, ఎన్‌ఐటి ప్రొఫెసర్ అంజన్ కుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తదితరులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రకాళి బండ్ పై రాకెట్ ప్రయోగం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు, ప్రజల రాకపోకలు, సమన్వయ విధానాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 28వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న సమావేశంలో ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ ఒ డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావు వెల్లంకి రాకెట్ ప్రయోగంపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

భద్రకాళి బండ్ ప్రామినాడ్ వద్ద రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు సాయంత్రం 4 గంటల నుంచి విద్యార్థులు, శాస్త్ర విజ్ఞాన ఆసక్తి గల ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో గిరిరాజు గౌడ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పోలీస్, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26





బాల సముద్రం, ఏకశిలాపార్కు సమీపంలోని శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ద్విపుష్కర ప్రయుక్త పట్టాభిషేకోత్సవాత్మక పంచాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన పుష్పయాగ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావన పెరుగుతాయన్నారు. శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ ఉత్సవాలను తరతరాలకు నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, ఆలయ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్వాతి, ఉమా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# వేడుకగా రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్ కుమార్తె వివాహం





భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 26

రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ -మధుమతి మున్నూరి దంపతుల కుమార్తె శ్రేయ వివాహం కీ.శే. కంఠం విశ్వేశ్వర రావు వాణిశ్రీ దంపతుల కుమారుడు పృధ్వీతో గురువారం హైదరాబాద్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్స్ లో ఘనంగా జరిందీ. వివాహ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, మున్నూరుకాపు కుల సంఘాల ప్రతినిధులు, కుల ప్రముఖులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ కాసుల వినోద్, కుటుంబ సభ్యులు, కొండూరు వినోద్ కుమార్, బందు మిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పసిపాప మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

భారతీయ వెలుగు హైదరాబాద్ ఫిబ్రవరి 26



ఇటీవల నాగర్ కర్నూల్ లో జరిగిన అత్యంత విషాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి పసిపాప కుటుంబానికి రూ. ఒక కోటి ఎక్స్ గ్రెసియా ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ జాతరలో 2 నెలల పసిపాప మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైందని, అయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టి నట్లుగా లేదని ధ్వజమెత్తారు. మల్లన్న జారతకు సరియైన పోలీసుల భద్రత లేకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. అభం, శుభం తెలియని 2 నెలల పసిపాప మృతి జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ నిందితులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, పసిపాప మృతికి బాధ్యులైన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం పర్యటించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని... దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు కేంద్రమంత్రి. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు.

కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి

# తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26

తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో తన పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా చైర్మన్ చాంబర్లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి, చైర్మన్, పాలకవర్గం కలిసికట్టుగా పని చేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపల్ అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు-తెలంగాణ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి



భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 26

తన చిరకాల మిత్రులు అయిన హనుమకొండ తహసీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ని, గురువారం పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఆర్టి యు తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తహసీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై, సామాజిక సమస్యలపై మీ వంతు పాత్ర పోషిస్తున్నందుకు ఆర్కే వెంకటేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల వారి కుమారుడు ఐఐటి సీటు సాధించినందుకు గాను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన మిత్రుడు తహసిల్దార్ రవీందర్ రెడ్డి రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు పదవులు అధిరోహించి, ప్రజాసేవలో మరింత విశిష్టమైన సేవలు అందించాలని ఆర్కే వెంకటేష్ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ ని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

- క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు





భారతీయ వెలుగుహైదరాబాద్, ఫిబ్రవరి 26

ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతన కమిటీ స్నేహబంధంతో, సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

# దళితులకు ఉన్నత విద్యా అందించడం సర్కార్ లక్ష్యం

- త్వరలో అంబేద్కర్ టవర్ ..
- ఎస్సీ విద్యార్థులకు అత్యుత్తమ సివిల్స్ & గ్రూప్-1, గ్రూప్-2 కోచింగ్ అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత.
- ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్ హైదరాబాద్లోనే
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

హైదరాబాద్ : ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

ప్రతిభావంతులైన దళిత విద్యార్థులు అన్ని రంగాల్లో సమాన లభించాలంటే చదువు ఒక్కటే మార్గామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాను అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ నీయులు రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. గురువారం 59 దళిత కులాల సంఘాల నాయకులు లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ భవన్ ను మరియు కాచిగూడ లోని ఎస్సీ హాస్టల్ ను సందర్శించారు. ఈసందర్భంగామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ ను మోడర్న్ కోచింగ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.కాచిగూడ హాస్టల్ కాంప్లెక్స్‌ను రెసిడెన్షియల్ అకాడమిక్ సెంటర్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సివిల్స్ కోచింగ్ కోరకు తెలంగాణ విద్యార్థులు ఢిల్లీ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పాడిందని మంత్రి తెలిపారు. దళిత విద్యార్థులు ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కోచింగ్ తీసుకోవడం ఖర్చుతో కూడిన పని కావడంతో ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్ సౌకర్యాలను హైదరాబాద్‌లోనే అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం కొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, రిటైర్డ్ సివిల్ సర్వెంట్స్ గెస్ట్ లెక్చర్స్ తీసుకోవడంతో పాటు మాక్ టెస్టులు, ఇంటర్వ్యూ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతామని తెలిపారు. కోచింగ్ తీసుకునే అభ్యర్థుల కోసం హాస్టల్, మెస్, స్టడీ హాల్స్ వంటి పూర్తి సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అడ్మిషన్ లలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. సివిల్స; గ్రూఫ్--1 గ్రూఫ్--2 కోచింగ్ కోరకు మెరిట్ ఆధారంగా పారదర్శక ఎంపిక విధానం ఉంటుందని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్ల ఒక హైదరాబాద్ కు మాత్రమే పరిమితం కాకుండ తెలంగాణలోని ప్రతి జిల్లాకు విస్తరించేలా దీర్ఘకాలిక ప్రణాళిక చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్సీ యువతలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మార్గదర్శకాలు రూపొందించి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీల ప్రతినిధిత్వం పెరిగే విధంగా ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్లను అకాడమిక్ ఎక్సలెన్స్ సెంటర్స్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. తమిళనాడు మోడల్‌లా అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనాలు నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థి నుంచి ఒక మంచి అడ్మినిస్ట్రేటర్ గా (పరిపాలకుడి గా ) తీర్చిద్దిదాలనే అనే సంకల్పంతో మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారు అలాగే మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ గా తెలంగాణ...

- 2047 నాటికి ఈ రంగంలో తిరుగులేని శక్తిగా రాష్ట్రం
- 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు
- 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ లల్లో ఒకటిగా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆ దిశగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ లాజిస్టిక్స్, స్కిల్ డెవలెప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ తో కూడిన 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో 'మెస్సే ముంచెన్ ఇండియా(మెస్సే ముంచెన్ జర్మనీ అనుబంధ సంస్థ)' నిర్వహిస్తోన్న 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే




కీలక రంగాల్లో ప్రధానమైన 'లాజిస్టిక్ రంగం'లో 2047 నాటికి తెలంగాణను తిరుగులేని శక్తిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. భౌగోళిక విస్తీర్ణంలో పదకొండు, జనాభాలో పన్నెండో స్థానంలో ఉన్న తెలంగాణ వాటా దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉందన్నారు. దీనిని 2047 నాటికి 10 శాతానికి పెంచాలనే సంకల్పంతోనే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ కు శ్రీకారం చుట్టామన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేర్చాలనే లక్ష్య సాధనలో లాజిస్టిక్ రంగానిదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ అనే మూడు ప్రధాన మార్పులు లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో భౌగోళికంగా మనకున్న అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుని సత్తా చాటేలా ముందుకెళ్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్ -- 2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టు, తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0, లాజిస్టిక్ హబ్స్ తదితర ప్రాజెక్టులు ఈ రంగంలో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా మార్చుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, ఇతర భాగస్వామ్య పక్షాల సహకారంతో లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన రెడీ టూ వర్క్ ఫోర్స్ ను తయారు చేస్తున్నామని పునరుద్ఘాటించారు. కేవలం వస్తువులను ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని ప్రపంచం ఊహించని వేగంతో డెలివరీ చేసి 'లాజిస్టిక్ పవర్ హౌస్'గా ఎదిగే సత్తా తెలంగాణకు ఉందని స్పష్టం చేశారు. మల్టీ మోడల్, రైల్ లింక్డ్ అసెట్స్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్ -- ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్, గ్రీన్ మొబిలిటీ తదితర కేటగిరీల్లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన పాలసీలు, ప్రోత్సాహకర విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కీలక ఖనిజరంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం







- ప్రభుత్వ, ప్రైవేటు ఖనిజ పరిశ్రమలు కలిసి పనిచేస్తే కీలక ఖనిజరంగంలో మనదే అగ్రస్థానం
- కీలక ఖనిజ రంగ అభివృద్ధికి తన వంతుగా సింగరేణి కృషి
- హైదరాబాద్ లో నీతి ఆయోగ్ కీలక ఖనిజ కమిటీ సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 26, భారతీయ వెలుగు

నేటి ఆధునిక ప్రపంచంలో కీలక ఖనిజాలకు అధిక ప్రాధాన్యత ఉందని, కీలక ఖనిజ రంగంలో భారత్ ను స్వయం సమృద్ధి దేశంగా రూపుదిద్దడానికి దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కమిటీ అభిప్రాయపడింది.

హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం (ఫిబ్రవరి 26) కమిటీ ఛైర్మన్ డాక్టర్ డీకే. సింగ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో భారతదేశంలో కీలక ఖనిజాల ఆవశ్యకత, లభ్యత, కీలక ఖనిజాల అన్వేషణ,అందుకు గల అవకాశాలు, వివిధ ప్రభుత్వ మైనింగ్ సంస్థలు తీసుకోవలసిన చొరవ, బాధ్యతలు తదితర అంశాల పైన లోతుగా చర్చించారు. కమిటీ మెంబర్ సెక్రటరీ, నీతి ఆయోగ్, డిప్యూటీ అడ్వైజర్ మినరల్స్ శ్రీ ఆర్. శరవణభవన్, సభ్యులుగా ఉన్న సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర నీతి ఆయోగ్ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సింగరేణి సంస్థ ఛైర్మన్ కూడా సభ్యులుగా ఉన్నారు. కనుక ఈసారి ఈ సమావేశాన్ని సింగరేణి ఆతిథ్యంలో నిర్వహించడం జరిగింది. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమావేశానికి స్వాగతం పలుకుతూ దేశంలో గల ప్రాథమిక మరియు ద్వితీయ కీలక ఖనిజ వనరులను కనుగొనడానికి ఏర్పాటు చేసిన ఈ కమిటీ దేశ కీలక ఖనిజ అవసరాలు తీర్చడంలో తమ వంతు కృషి చేస్తుందని దీనికి సింగరేణి సంస్థ తన సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో దాగి ఉన్న క్రిటికల్ మినరల్స్ ను వెలికితీయడానికి తమ వంతు కృషి చేస్తామని, జాతీయ కీలక ఖనిజ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు, బ్యాటరీలతో నడిచే వాహనాలు, ఎలక్ట్రానిక్ రంగ విస్తరణ లో, రక్షణ రంగంలో కీలక ఖనిజాల అవసరం ఎంతో ఉందని, దేశంలో కీలక ఖనిజాల వనరులు ఉన్నప్పటికీ, వాటి మైనింగ్ జరగటం లేదని కాబట్టి ప్రస్తుతం విదేశాల నుండి కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నామని కమిటీ అభిప్రాయపడింది. రానున్న కాలంలో కీలక ఖనిజాల వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది కనుక దేశంలో గల కీలక ఖనిజ వనరులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వ మైనింగ్ సంస్థలు, ప్రైవేటు మైనింగ్ సంస్థలు కలిసి నడవాలని సూచించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్
కె. వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాసరావు, ఐఎంఎంటీ, కోల్ ఇండియా, సీఎస్ఐఆర్-సీఈసీఆర్ఐ(కరైకుడి), గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్, అదానీ, వేదాంత, లాయిడ్ మెటల్స్, హిందాల్కో, హిందుస్తాన్ జింక్, సన్ టెక్నాలజీస్ (చెన్నై) తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4వ - పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మల్కాజిగిరి పోలీసుల ఉత్తమ ప్రదర్శన

- 81 పతకాలతో (23-గోల్డ్, 35-రజితం, 23-కాంస్యం) సత్తా చాటిన క్రీడాకారులు
- ఓవర్ ఆల్ మెడల్స్ విన్నర్ గా 2వ ప్లేస్ లో మల్కాజిగిరి కమిషనరేట్
- క్రీడాకారులను అభినందించిన మల్కాజిగిరి సీపీ అవినాష్ మహంతి ఐపిఎస్



హైదరాబాద్ ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

గత వారం రోజులుగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మల్కాజిగిరి కమిషనరేట్ నుండి క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా సిపి విజేతలకు పతకాలు అందజేసారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, గెలుపు--ఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని అన్నారు.

## కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య...



కరీంనగర్ ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

కరీంనగర్ నగర పాలక సంస్థ కోతి రాంపూర్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీల బలోపేతం , పర్యవేక్షణ కోసం స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. 39 డివిజన్ మాసం గణేష్ 9వ డివిజన్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో ఏఎన్ఎం గర్భిణీ పిల్లల తల్లులు కిషోర్ బాలికలు సైన్స్ టీచర్ వివో ప్రతినిధి కమిటీ సభ్యులుగా , అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గా కొనసాగనున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ,ప్రీస్కూల్ పిల్లల ప్రీ స్కూల్ పిల్లల అవసరాల నిమిత్తం వారికి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కోతిరాంపూర్ ,పోచమ్మ వాడ అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు కే స్వరూప కే శ్యామల పీ సరిత తదితరులు పాల్గొన్నారు.

# సాన్స్ స్కిన్ &హెయిర్






## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

సాన్స్ స్కిన్ &హెయిర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను శంకర పల్లి గ్రామం లో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదగా గురువారం రోజున ఘనంగా ప్రారంభం జరిగింది. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ శంకర పల్లి ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

# కార్మికుడి మృతి వెనుక అక్రమ నిర్మాణాల దందా -- ఎం.ఆర్. శ్రీనివాసరావు

- సేఫ్టీ లేకుండా నిర్మాణాలు కొనసాగితే ఇది ప్రమాదం కాదు, నిర్లక్ష్య హత్యే
- నిర్లక్ష్యంపై కఠిన చర్యలు
- బాధ్యులపై కేసులు పెట్టాలన్న టీపీసీసీ నేత

**సికింద్రాబాద్ భారతీయ వెలుగు**

ఎస్సార్ హాస్పిటల్ సమీపంలో జరిగిన కార్మికుడు రాజు మృతి ఘటన నగరంలో అక్రమ నిర్మాణాల సమస్యను మరోసారి వెలుగులోకి తెచ్చింది. ఈ ఘటనపై టీపీసీసీ సెక్రటరీ ఎం.ఆర్. శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. కార్మికులకు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం దారుణమని, ఇది సాధారణ ప్రమాదం కాదని, స్పష్టమైన నిర్లక్ష్య హత్యగా పరిగణించాలని పేర్కొన్నారు.ఎం.ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "కార్మికుల ప్రాణాలు తీసేలా నిర్మాణాలు సాగించడం అనేది వ్యవస్థ వైఫల్యం. లంచాలు, రాజకీయ అండ, శాఖల మధ్య సమన్వయం లోపం ఉంటే ఇలాంటి ఘటనలు ఆగవు" అని విమర్శించారు.నిర్మాణ స్థలంలో సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు, ప్రొటెక్షన్ నెట్‌లు లేవన్న ఆరోపణలు,అక్రమ అంతస్తులు నిర్మించి కోట్ల లాభాలు గడిస్తున్న బిల్డర్లపై చర్యలు అవసరం



అన్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగానే ఇటువంటి ఘటనలు.బిల్డర్లతో పాటు సహకరించిన మున్సిపల్ అధికారులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే సీజ్ చేసి, బాధ్యులను అరెస్ట్ చేయాలి మరియు బాధిత



కార్మిక కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనుమతి లేని అంతస్తులకు విద్యుత్, నీరు, డ్రైనేజ్ కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై విచారణ.నిర్మాణ అనుమతులపై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలి కోరారు.జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఒక కార్మికుడి ప్రాణం కోల్పోయిన తర్వాత అయినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చదువుల తల్లి బిడ్డలకు కేకే కృష్ణ బంపర్ ఆఫర్.. టాపర్లకు భారీ నగదు పురస్కారం!



**భారతీయ వెలుగు పిబ్రవరి 26/ షాద్ నగర్**

రాజకీయమంటే కేవలం పదవులు కాదు.. ప్రజలకు అండగా నిలవడమని యువ నేత కేకే కృష్ణ మరోసారి నిరూపించారు. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ, సామాన్యుల కష్టాలను పంచుకునే ఆయన, తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 'అక్షర యాత్రికుల' కోసం ఒక సంచలన ప్రకటన చేశారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి, వారి ఉన్నత చదువులకు ఆర్థికంగా ఊతమిచ్చేందుకు 'అభయహస్తం' పేరుతో భారీ నగదు బహుమతులను ప్రకటించారు.

**ప్రతిభకు పట్టాభిషేకం: రూ. 21,000 నగదు పురస్కారం**

నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన విద్యార్థికి 21,000 నగదు. సెకండ్ టాపర్‌గా నిలిచిన విద్యార్థికి 15,000 నగదును స్వయంగా అందజేయనున్నారు.ఇంటర్మీడియట్ ఫలితాలు వెల్లడైన వెంటనే అర్హులైన విద్యార్థులను గుర్తించి ఈ పురస్కారాలను అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

అక్షరానికి ప్రోత్సాహం ఉంటేనే అద్భుతాలు సృష్టించగలరు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత చదువులకు నా వంతుగా చిన్న సాయం చేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అని అన్నారు

**కేకే కృష్ణ, యువ నేత కాంగ్రెస్ నాయకుడు**

**సేవా పథంలో కేకే కృష్ణ..**

గతంలోనూ కేకే కృష్ణ తన సేవా గుణంతో వార్తల్లో నిలిచారు.

బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల కష్టాలను తీర్చారు.విద్యా వనరులు: పాఠశాలలకు స్పీకర్ల పంపిణీ చేయడంతో పాటు, నిరుపేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నియోజకవర్గం విద్యా పరంగా దూసుకుపోతోందని కేకే కొనియాడారు. జూనియర్ కళాశాల భవన నిర్మాణం, ముఖ్యమంత్రి సహకారంతో ఏకీకృత పాఠశాలల ఏర్పాటు, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ కృషితో పాటు ఇలాంటి దాతృత్వం తోడైతే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు

## షాద్‌నగర్‌లో అత్యాధునిక 'శ్రీ శారద ఫెర్టిలిటీ & ఐవీఎఫ్' సెంటర్ ప్రారంభం!

- నిస్సంతాన దంపతులకు వరం.. స్థానికంగానే కార్పొరేట్ వైద్యం: మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**షాద్ నగర్, ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు**

షాద్‌నగర్ పట్టణ వైద్య రంగంలో మరో మైలురాయి నమోదైంది. సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతుల కలలను నిజం చేసేందుకు అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన "శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవీఎఫ్ సెంటర్" వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గతంలో ఐవీఎఫ్ వంటి ఖరీదైన చికిత్సల కోసం హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు షాద్‌నగర్‌లోనే అటువంటి అత్యాధునిక సదుపాయాలు రావడం అభినందనీయమని విశాల



శ్రవణ్ రెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లేటెస్ట్ మెడికల్ ఎక్విప్‌మెంట్‌తో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా, నాణ్యమైన చికిత్సను అందించేలా ఉండాలని కోరారుషాద్‌నగర్ లాంటి ఎదుగుతున్న పట్టణంలో ఇలాంటి స్పెషలైజ్డ్ హాస్పిటల్ రావడం వల్ల ఎంతోమంది నిస్సంతాన



దంపతులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని సూచించారు ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఆసుపత్రి మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వైద్య రంగంలో షాద్‌నగర్ తనదైన ముద్ర వేస్తుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ ని సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

- క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు

**ఉప్పల్ భారతీయ వెలుగు**

ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ ఎ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నూతన కమిటీ స్నేహబంధంతో, సమన్వయంతో సమర్థంగా



పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన



కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి రావడం ఆనందకరం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- శ్రీ శారద ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు





**భారతీయ వెలుగు/26 పిబ్రవరి /**

షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శారద ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షాద్‌నగర్ వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఫెర్టిలిటీ సెంటర్ ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సంతాన సాఫల్యం కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంతోషం కోసం ఇటువంటి వైద్య సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజన్, కౌన్సిలర్లు ఒగ్గు జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, ఎస్పీ శివ, గోపాల్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, నందకిషోర్, జూపల్లి శంకర్, నాయకులు అంచ రాజు తదితరులు, ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## ముచింతల్‌లో సర్పంచుల శిక్షణా పంచాయతీరాజ్ చట్టంపై కేశంపేట సర్పంచులకు అవగాహన

**షాద్‌నగర్ ( భారతీయ వెలుగు)ఫిబ్రవరి 26**

గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే సర్పంచులకు అధికారాలు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నేటికి నాలుగవ రోజు కేశంపేట మండలానికి చెందిన 29 గ్రామ పంచాయతీల నూతన సర్పంచులకు ముచింతల్ లోని స్వర్ణ భారతి ట్రస్ట్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఉన్నతాధికారులు సర్పంచులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు:

గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర మరియు వారికున్న అధికారాలు.

ఆదాయ మార్గాల అన్వేషణ మరియు నిధుల వినియోగం.

గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అవసరమైన



ప్రణాళికల రూపకల్పన. పై అవగాహన కల్పించారు

**సర్పంచుల హర్షం:**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణపై సర్పంచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సూచనలు తమకు పరిపాలనలో ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన వసతులు, భోజన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల గ్రామాల్లో మెరుగైన పరిపాలన అందించడానికి అవకాశం కలుగుతుందని కేశంపేట మండల సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, కేశంపేట మండల ప్రజాప్రతినిధులు మరియు 29 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# మంత్రి అండాతో మట్టి ఖాళీ

- పొంతన లేని సమాధానాలు చెప్తున్నా అధికారులు
- అధికారులే సహకరిస్తున్నారు ఏమో అంటున్న స్థానికులు
- మంత్రే మట్టి మాయం చేస్తున్నారంటూ ప్రజలు హర్షం
- గ్రామంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం
- మైనర్లే డ్రైవర్లు, గ్రామం మధ్యలో కూడా తగ్గని వేగం
- దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- వాహనాలు ఆపండి ప్రజలను కాపాడండి అంటున్న గ్రామస్తులు
- ఎమ్మెల్యే,ఎంపీ స్వాగ్రామంలో వాళ్లదే ఇష్ట రాజ్యం





కొత్తగూడెం ఫిబ్రవరి 26 భారతీయ వెలుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మట్టి మాఫియాలోనే వింత పోకడ ఆలస్యంగా వెలుగులు వచ్చింది, గత కొన్ని రోజులు నుంచి ముమ్మరంగా సాగుతున్న మట్టి దందా దమ్మపేట మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతోటి మట్టిని తరలిస్తుండటం, ఎవరైనా సామాన్య ప్రజలు ప్రశ్నిస్తే అధికారుల నుంచి అనుమతులు తీసుకొని మట్టిని తరలిస్తున్నానని చెప్పుకొస్తా ఉండటం, వాహనాల రాకపోకలతో, దుమ్ము ధూళితో అనేక ఇక్కట్లు పడుతున్నామని స్థానిక ప్రజానీకం ప్రశ్నిస్తే మంత్రి పేరు చెప్పి భయభ్రాంతులకు గురిచేస్తా ఉండటం ప్రస్తుతం చర్చి నియంషంగా మారింది, అధికారులు కొంతవరకు ముగ్గు చూపినప్పటికీ గడుగులపల్లి, మొండి వోర్రె కాలనీ, మొండి వోర్రే, శ్రీరాంపురం, పరిసర ప్రాంతాల పంట పొలాల నుంచి వెళుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువ మట్టిని యధాసేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా భారీ చైను జెసిబిలను ఉపయోగించి, వాటిక అనుకూలంగా ట్రిప్పర్ లారీలను, ట్రాక్టర్లను ఉపయోగించి ఎడతెరిపి లేకుండా మట్టిని తరలిస్తున్నప్పటికీ కాలువకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు కానీ, రెవిన్యూ శాఖ గాని, మైనింగ్ శాఖ గాని నోరు మెదపక పోవటానికి స్థానిక వ్యవసాయ శాఖ మంత్రి , స్థానిక శాసనసభ్యులు స్వగ్రామం కావడంతో అధికారులు భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు, గత కొద్ది రోజుల నుంచి గ్రామం నడిబొడ్డు మీదుగా భారీ వాహనాల వేగానికి స్థానికుల సైతం భయాందోళనకు గురవుతున్నారు,

**అదే రహదారిలో పాఠశాల**

విద్యాబుద్ధులు నేర్చుకునే విద్యార్థులు ఎక్కడ వాహనాల వేగానికి చిన్నారుల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయో అంటూ చిన్నారుల తల్లిదండ్రులు సైతం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు,

**పశువులు అదే దారిలో ఉంటాయి**

ప్రకృతికి మరో పేరు అయిన మొండి వోర్రే కాలనీ పల్లెటూరు కావడంతో మూగజీవాలు కూడా స్థానికంగా ఇంటి నివాసాల వద్ద, రహదారుల వెంట జీవనం సాగిస్తా ఉంటాయి,

మైనర్లు తోలే వాహనాల వేగానికి మూగజీవాలు కూడా బలయ్యే ప్రమాదం ఉందని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు,

**ఎమ్మార్వో మట్టి మాఫియా ను ఆపలేదు**

స్థానికుల సమాచారంతో ఇదిగో వస్తున్నాం ఇదిగో వస్తున్నాం అంటూ కాలక్షేపం చేశారు తప్ప మట్టిని తవ్వుతున్న పరిసర ప్రాంతాల్లోకి ఎమ్మార్వో కనబడిన దాఖలాలు శూన్యంగానే ఉన్నాయి,

చివరకు విసిగిత్తిపోయిన ఎమ్మార్వో రెవిన్యూ ఇన్స్పెక్టర్ను వెంటనే సంఘటన స్థలాలను పంపిస్తామంటూ నమ్మభలకే మాటలు చెప్పి దాటవేసిన సందర్భాలు దీర్ఘంగానే మండలంలో స్పష్టమవుతున్నాయి, ఎలాంటి అనుమతులు లేవంటూ వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు

**మట్టిని తవ్వుతున్న యజమానులు**

సొంత అవసరాల కోసం తీసుకెళ్తున్నామని, తీసుకెళ్లే హక్కు మాకు పరిపూర్ణంగా ఉందని, స్థానిక ఎంపీ బంధువులమని చెప్పుకొస్తా ఉండటం, అనుమతులు అధికారులకు అందించే మట్టిని తవ్వుతున్నామని సీతారామ ప్రాజెక్టు కాలువ ఇరువైపులా ఉన్న మట్టిని భారీ యంత్రాలతో (చైన్ జెసిబి ) టిప్పర్ లారీ ను ఉపయోగించి తరలిస్తున్నారు,

**ఇరిగేషన్ శాఖ ఏమంటున్నారంటే...!!**

ఓవైపు కుర్చీలకే అధికారులు పరిమితమైతా ఉంటే మరో అధికారి దీర్ఘకాలిక సెలవులు తో కాలం వెళ్లబుచ్చుతా ఉండటం దమ్మపేట మండలంలో విడ్డూరంగా ఉందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

అనుమతులు లేవు అత్యవసర పరిస్థితిలో వస్తామని చెప్పుకొస్తా ఉండటం, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత, కాలువలో ఇరువైపులా ఉన్న మట్టిని తరలించకుండా అడ్డుకుంటామని చెప్పుకొస్తా ఉండటం, చర్యలు మాత్రం శూన్యంగానే ఉండటం, ఆలోచింపదగ్గ విషయంగా మారిందని స్థానిక ప్రజానీకం గుసగుసలాడుతున్నారు,

**మైనింగ్ శాఖ వివరణ**

కనీస స్పందన లేని మైనింగ్ శాఖ ఉందో లేదో తెలియని పరిస్థితిలో కొత్తగూడెం జిల్లా ఉందని, జిల్లాలోని ప్రజలు భావోద్వేతం వ్యక్తం చేస్తున్నారు, మొండి ఒర్రె కాలనీ పరిస్థితిపై మైనింగ్ డిఈని వివరణ కోరగా తమ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఎవరికి ఇవ్వలేదని, మంత్రి కదా చేసేది మట్టే కదా చేసేది అంటూ చెప్పుకొస్తా ఉండటం ప్రస్తుతం గమనరహ విషయంగా మారింది,

## అదుపు తప్పి లారీ బోల్తా

## అక్కడికక్కడే మృతి చెందిన డ్రైవర్





భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి ఫిబ్రవరి 26

చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో అదుపుతప్పి లారీ బోల్తా పడ్డ సంఘటన చోటుచేసుకుంది విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు, హైదరాబాద్ నుండి చిన్న శంకరంపేట మండలంలోని ఓ పరిశ్రమకు స్క్రాప్ లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రాణాలు రక్షించుకునేందుకు డ్రైవర్ క్లీనర్ లారీలో నుండి కిందికి దూకుతున్న సమయంలో క్లీనర్ కు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవర్ లారీ వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్రేన్ సహకారంతో లారీని తొలగించి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు, ఈ సందర్భంగా రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి చిన్న శంకరంపేట మండలానికి పాత ఇనుప సామానుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో లారీ డ్రైవర్ నితిలేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని అజిత్ కుమార్ గాయాలతో బయటపడడం జరిగిందని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు, బంధువులు రాగానే వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## వాభావంతో ముందుకు సికింద్రాబాద్ జోన్ -- ప్రజల విశ్వాసమే మా బలం: జోనల్ కమిషనర్ మంగతాయారు

- పారిశుధ్యం, పన్నుల వసూళ్లు, నాణ్యమైన రోడ్లకు ప్రాధాన్యం
- ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలి
- అక్రమాలపై రాజీ లేదు -- ప్రజలకు చేరువగా, పారదర్శక పరిపాలనకు కట్టుబాటు



సికింద్రాబాద్ (భారతీయ వెలుగు):

సికింద్రాబాద్ జోన్ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల పరిరక్షణ తన ప్రాధాన్యతలలో మొదటిదని జోనల్ కమిషనర్ మంగతాయారు స్పష్టం చేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆమె, మొదటి రోజు నుంచే జోన్ పరిధిలోని అన్ని సర్కిల్‌ల అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ పనితీరుపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. అధికారులు కేవలం విధులు నిర్వర్తించడమే కాకుండా ప్రజలకు దగ్గరగా ఉండి, సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆమె సూచించారు.

**ఆదాయం పెంపుతో పాటు పారిశుధ్యానికి ప్రాధాన్యం**

జీహెచ్ఎంసీ ఆదాయాన్ని పెంచే దిశగా పన్నుల వసూళ్లను పూర్తి స్థాయిలో చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అదే సమయంలో నగర స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. చెత్త, మట్టి దిబ్బలు ఎక్కడ కనిపించినా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని, ప్రతి సర్కిల్‌లో పరిశుభ్రమైన రోడ్లు, సక్రమమైన ఫుట్‌పాత్‌లు కనిపించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఇంజనీరింగ్ విభాగం రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, పనులు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె స్పష్టం చేశారు.

అక్రమాలపై కఠిన చర్యలు -- ప్రజలతో సమన్వయం కీలకం

హార్టికల్చర్ శాఖ మొక్కల నాటకం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. పచ్చదనంతో కూడిన సికింద్రాబాద్ లక్ష్యంగా పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నిర్మాణ అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించి పారదర్శకంగా అనుమతులు ఇవ్వాలని, అక్రమ నిర్మాణాలను అస్సలు సహించవద్దని హెచ్చరించారు. అవినీతి లేదా అక్రమాలకు ఎవరు పాల్పడినా కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు.

ముఖ్యంగా, ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వినడం, వెంటనే పరిష్కారం చూపడం తమ బాధ్యతగా భావించాలని జోనల్ కమిషనర్ మంగతాయారు పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడమే తమ లక్ష్యమని ఆమె తెలిపారు.

## 2వ వార్డు సమస్యల పరిష్కారం: కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్



భారతీయ వెలుగు పరిగి

పరిగి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు మల్లెమోని గూడలో గత కొన్ని రోజులుగా మోరీలు, డ్రైనేజీల, రోడ్లు పరిశుభ్రంగ, ఇండ్ల పరిసరాల ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండడంతో గ్రామస్తులు వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్ దృష్టికి తీసుక వెళ్లడంతో వెంటనే వారు స్పందించి మున్సిపల్ సిబ్బందిచే తాను దగ్గర ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించడం జరిగింది. మునుమందు గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ లేబర్ ఇన్చార్జి వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఎండి అజ్మీర్, సిరాజ్, జహంగీర్,ఇస్మాయిల్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లో మహిళలకు సముచిత స్థానం

- మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా



భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి ఫిబ్రవరి 26,

మహిళలకు సముచిత స్థానం ప్రజాపాలన ప్రభుత్వం కల్పిస్తుందని చందాయిపేట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా అన్నారు.సోమవారం చేగుంట మండలం పరిధిలోని చందాయిపేట్ గ్రామంలో రెండు మహిళా సమైక్య భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యకు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయలని సూచించారు. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ పబ్బ నాగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ మెంబెర్స్, మధు యాదవ్, మధు,మంగ రామగౌడ్, సి సి స్వామి, వి ఓ లీడర్ లు లావణ్య, అరుణ జ్యోతి, వి ఓ ఏ, స్వామి, కవిత,తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలి

**జగ్గారెడ్డి కాంగ్రెస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్**

వి హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాల ని తెలంగాణలో రాజ్యసభ ఖాళీ అయిన స్థానాలు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్, నటరాజ్ ఇన్చార్జ్ తో కూడా మాట్లాడిన ని

వి హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరారును తెలిపారు రాహుల్ గాంధీనీ, మల్లికార్జున్ ఖర్గేనీ కలవడానికి ఢిల్లీ వచ్చాన ని రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నార ని మల్లికార్జున కలిసి వి హనుమంతరావుకి. జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని వారికి రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని జెట్టి కుసుమ కుమార్ యూత్ కాంగ్రెస్ లీడర్ , స్టూడెంట్ లీడర్ కమ్మ సామాజిక నుంచి ఉన్నాడు.. కమ్మ నాయకుడుగా అవకాశం ఇవ్వాలని కోరాను అని చెప్పారు జెట్టి కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్, వల్ల కుటుంబం నుంచి అందరు కాంగ్రెస్ లోనే ఉన్నారుహనుమంతరావు తెలంగాణలో అనేక ముఖ్యమంత్రులతో పని చేశారు , మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశార ని రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ ఆయనకు అవకాశాలు ఇచ్చార ని అన్నారు వయసులో పెద్ద వ్యక్తి చురుకైన వ్యక్తి కాబట్టి మరో సారి అవకాశం ఇవ్వాలని కోరా అని ఖర్గే కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చారని రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తాం.అన్నారు



# జింబాబ్వేపై భారత్ విజయం.. సెమీస్ ఆశలు సజీవం




చెన్నై: టీ20 ప్రపంచ కప్ 2026లో సెమీస్ ఆశలను టీమ్ఇండియా సజీవంగా ఉంచుకుంది. జింబాబ్వేతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో జింబాబ్వే 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. ఆ జట్టులో బ్రియాన్ బెనెట్ (97లి; 59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఒక్కడే పోరాడాడు. సికిందర్ రజా (31), మరుమాని (20) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, శివమ్ దూబె ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆదివారం వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది. టీమ్ఇండియా ఆ మ్యాచ్‌లో గెలిస్తే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా నేరుగా సెమీస్‌కు అర్హత సాధిస్తుంది.తొలుత భారత బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (55; 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ సాధించాడు. ఆఖర్లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య (50లి; 23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), తిలక్ వర్మ (44; 16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించారు. ఇషాన్ కిషన్ (38; 24 బంతుల్లో), సంజు శాంసన్ (24; 15 బంతుల్లో), సూర్యకుమార్ యాదవ్ (33; 13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంత సేపు దూకుడుగా ఆడారు. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ ఎంగరవ, ముజరబాని, మపోస, సికందర్ రజా తలో వికెట్ తీశారు.

## శివమ్ దూబే బౌలింగ్ తీరుపై కైఫ్ విమర్శలు




టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే బౌలింగ్ తీరుపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ విమర్శలు గుప్పించాడు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే శివమ్ దూబే ఆల్‌రౌండర్ కాదని, కేవలం బ్యాటర్ మాత్రమేనని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా సౌతాఫ్రికాతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 76 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే.ఈ ఘోర పరాజయంతో టీమిండియా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. దర్జాగా సెమీఫైనల్ చేరుతుందనుకున్న టీమిండియా ఇప్పుడు ఒత్తిడిని అధిగమించి తప్పనిసరిగా వరుస రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌పై కూడా ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. జింబాబ్వేతో గురువారం తమ రెండో సూపర్-8 మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది.ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. శివమ్ దూబే బౌలింగ్ తీరుపై అసహనం వ్యక్తం చేశాడు. తుది జట్టులో సంజూ శాంసన్‌ను ఆడించాలన్నాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో ఫీల్డ్ సెటప్, బ్రెవిస్‌కు వైడ్ యార్కర్స్ వేయాలనే ప్రణాళికను చూస్తుంటే.. శివమ్ దూబే చాలా డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేయాలనే ప్రయత్నంలో ఉన్నట్లు అర్థమైంది. అయితే ఎవడైనా 10వ ఓవర్‌లో డిఫెన్సివ్‌గా బౌలింగ్ చేస్తారా? ఆ సమయంలో ఎవరైనా వికెట్ తీయడానికి అటాకింగ్ బౌలింగ్ చేస్తారు. నా అభిప్రాయం ప్రకారం శివమ్ దూబే కేవలం బ్యాటర్ మాత్రమే. అతను ఆల్‌రౌండర్ కాదు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసే ఆల్‌రౌండర్ టీమిండియాకు అవసరం లేదు. అతను అప్పుడప్పుడు ఒక వికెట్ తీయవచ్చు కానీ ఎప్పుడూ పరుగులు ఇచ్చుకుంటూనే ఉంటాడు. వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఒకే ఓవర్‌లో నాలుగు సిక్సర్లు కూడా ఇచ్చే ప్రమాదం ఉందిటీమిండియా కాంబినేషన్‌లో సమతుల్యత లోపించింది. భారత్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల విషయంలో హద్దులు దాటి వెళ్తోంది. టాప్ 8 బ్యాటర్లలో ఆరుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లే ఉన్నారు. లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం హార్దిక్ పాండ్యా ఐదో స్థానంలో వస్తున్నాడు. అదే మీ విన్నింగ్ ఫార్ములా అని మీరు భావిస్తే.. దానిని దృష్టిలో ఉంచుకుని జట్టును ఎంపిక చేయండి. ఆ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసం సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోండి' అని కైఫ్ సూచించాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో శివమ్ దూబే 2 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి 32 పరుగులిచ్చుకున్నాడు. ఈ ఏడాది దూబే 19.57 సగటుతో 7 వికెట్లు తీసాడు. అతని ఎకానమీ రేట్ 10 కంటే ఎక్కువగా ఉంది. బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. బౌలింగ్ అంత గొప్పగా లేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కైఫ్ విమర్శలు గుప్పించాడు.




## విండీస్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

**9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ జట్టు చిత్తు సౌతాఫ్రికా జట్టు సెమీస్‌కు క్వాలిఫై**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో సౌతాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుస విజయాలతో లీగ్ దశను అజేయంగా ముగించిన సఫారీ టీమ్.. సూపర్-8 దశలోనే అదే జోరు కొనసాగిస్తోంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పటిష్ఠ భారత్‌ను మట్టికరిపించిన మార్క్రమ్ సేన.. తాజాగా డేంజరస్ టీమ్ అయిన వెస్టిండీస్‌ను చిత్తు చేసింది.గురువారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన తమ రెండో సూపర్-8 మ్యాచ్‌లో సౌతాఫ్రికా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించి విండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో సౌతాఫ్రికా గ్రూప్-1 నుంచి సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకోగా వెస్టిండీస్ సంక్లిష్టం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 176 పరుగులు చేసింది. జాసన్ హోల్డర్(31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49), రొమారియో షెఫర్డ్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్) అసాధారణ ప్రదర్శన కనబర్చారు. ఈ ఇద్దరూ 8వ వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(3/30) మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడా, కార్బిన్ బోష్ రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం సౌతాఫ్రికా 16.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 177 పరుగులు చేసి గెలుపొందింది. ఎయిడెన్ మార్క్రమ్(46 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 82 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. క్వింటన్ డికాక్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 47), ర్యాన్ రికెల్టన్(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ ఒక వికెట్ తీసాడు. సౌతాఫ్రికా విజయంతో టీమిండియా సెమీస్ అవకాశాలు మెరుగయ్యాయి. ఎలాంటి రన్‌రేట్ టెన్షన్ లేకుండా జింబాబ్వేతో పాటు వెస్టిండీస్‌తో తమ తదుపరి మ్యాచ్‌లను భారత్ గెలిస్తే సరిపోతుంది. ఇందులో ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటిబాట పడుతుంది. మరోవైపు ఈ ఘోర పరాజయంతో వెస్టిండీస్ రన్‌రేట్ కూడా భారీగా పడిపోయింది. ం5.350 నుంచి 1.791కు వెస్టిండీస్ రన్ రేట్ తగ్గింది. భారత్‌తో జరిగే తమ ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే విండీస్ సెమీస్ చేరనుంది. లేదంటే ఇంటిబాట పట్టనుంది.

# మైమరిపించే పియోనీ అందాలు!



అందం, సంపద, ప్రేమ, గౌరవాలకు చిహ్నంగా భావించే పియోనీ పూలు ఆసియాతోపాటు యూరప్, అమెరికాల్లోని పలు ప్రాంతాల్లో విరివిగా కనిపిస్తాయి. రెండు వేల ఏళ్ల క్రితం నుంచీ చైనీస్ వంటకాల్లోనూ, ఔషధాల్లోనూ వాడుతున్నారట. మనదేశంలోనూ ఇవి పెరుగుతాయి.

అందం, సంపద, ప్రేమ, గౌరవాలకు చిహ్నంగా భావించే పియోనీ పూలు ఆసియాతోపాటు యూరప్, అమెరికాల్లోని పలు ప్రాంతాల్లో విరివిగా కనిపిస్తాయి. రెండు వేల ఏళ్ల క్రితం నుంచీ చైనీస్ వంటకాల్లోనూ, ఔషధాల్లోనూ వాడుతున్నారట. మనదేశంలోనూ ఇవి పెరుగుతాయి. ప్రాంతాన్ని బట్టి హిమాలయన్ పియోనీ, మమేఖ్, కశ్మీర్ మిడ్... అంటూ ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. ఈ మొక్కలు ఒక్కసారి నాటితే వందేళ్ల పాటు బతికేయగలవు. కాబట్టే ఎక్కువమంది వీటిని పెంచుకోవడానికి ఆసక్తి చూపిస్తారట. నీలం మినహా తెలుపు, గులాబీ, ఎరుపు, పసుపు, ఊదా వంటి వర్ణాల్లోనూ విరబూస్తాయి. పరిమాణంలో పెద్దవిగా సువాసన కలిగి ఉంటాయి. అంతేకాదు, ఇవి రకాన్ని బట్టి తీపి, గులాబీ, సిట్రస్, మసాలా... వంటి సువాసనలూ వెదజల్లుతాయట.

ఎలా పెంచాలంటే...

పియోనీ దుంపల్ని నేల ఉపరితలం నుంచి 1-2 అంగుళాల కింద నాటుకుంటే చాలు. కుండీల్లోనూ బాగా నిలదొక్కుకుంటాయి. అయితే కాస్త పెద్ద పరిమాణంలో ఉన్నదాన్ని ఎంచుకోవాలి. నీరు నిలవని సారవంతమైన మట్టిని ఎంచుకోవాలి. సూర్యకాంతి నేరుగా తగిలేలా చూసుకోవాలి. అంటే కనీసం 6-8 గంటల పాటు ప్రత్యక్షంగా తగలాలి. నీళ్లను క్రమం తప్పకుండా పోయాలి. కానీ, అవి నిలిచిపోకుండా చూసుకోవాలి. ఒకటికంటే ఎక్కువ మొక్కలు నాటినప్పుడు వాటి మధ్య 2-3 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే, ఇవి కాస్త పెద్దగా పెరుగుతాయి. పియోనీ మొక్కలకు నైట్రోజన్ అధికంగా ఉన్న ఎరువులు వేయకూడదు. ఆకులు ఎక్కువగా, పూలు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. బదులుగా ఎన్‌పీకే 5-10-10 సమగ్ర ఎరువు లేదా బోన్‌మీల్‌ని నెలకోసారి ఇవ్వాలి. సంవత్సరానికి ఒకసారి మొక్క చుట్టూ ఉన్న మట్టిని తవ్వి కంపోస్ట్ వేయాలి. ఈ మొక్కలకు పురుగులు వచ్చే అవకాశం తక్కువ. అప్పుడప్పుడూ చీమలు చుట్టుముడతాయి. బూడిద రంగు పురుగులు, తెగులు కనిపిస్తాయి. ఇలాంటప్పుడు వ్యాధి సోకిన కొమ్మల్ని తొలగించి ఆకుల్ని శుభ్రపరిస్తే చాలు. ఫంగిసైడ్, వేపనూనె వంటివి ఉపయోగించొచ్చు.







# వీటిని తింటే సంతోషం మీ సొంతం

నేటి కాలంలో ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులే కాదు.. మిగతా ఇతర రంగాల్లో పనిచేసే ఉద్యోగులు కూడా విపరీతమైన పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. పని ఒత్తిడి వల్ల సరైన సమయానికి కూడా తినలేకపోవడం వల్ల వారికి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. మరి ఒత్తిడికి చెక్ పెట్టాలంటే ఏం చేయాలి? రోజూ వ్యాయామాలు చేసినా ఒత్తిడి తగ్గకపోతే.. మీ ఆహారంలో వీటిని భాగం చేసుకుంటే సంతోషం మీ సొంతం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకుందామా..!

సాల్మన్ ఫిష్ : సాల్మన్, ట్యూనా వంటి ఫిష్‌లలో ఒమేగా -- 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, సంతోషాన్ని పెంచుతాయి.

బచ్చలికూర : బచ్చలికూరలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. ఉల్లాసంగా ఉంచడంలో సహాయపడుతుంది.

పెరుగు : పులియబెట్టిన ఆహారాలు తినడంతో ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇడ్లీ, దోస, పెరుగు తినడంతో ఒత్తిడి తగ్గుతుంది. ఆనందం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ద్రాక్ష : నీటిశాతం ఎక్కువగా ఉండే ద్రాక్ష పండ్లు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు.

అవకాడో : అవకాడోలో విటమిన్ బి6, ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయి.

# మొటిమలు తగ్గాలంటే..!



చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. దీనికి ఉదాహరణే మొటిమల సమస్య. ఎంత అందమైన ముఖానికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అందుకే వీటిని తగ్గించేందుకు ఆహారం విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. దీనికి ఉదాహరణే మొటిమల సమస్య. ఎంత అందమైన ముఖానికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అందుకే వీటిని తగ్గించేందుకు ఆహారం విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు..

ముఖంపై మొటిమలు రావడానికి కారణమయ్యే సీబమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థ్యం ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంటుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పనిచేస్తాయట. చేపలు, ఆకుకూరలు, వాల్‌నట్స్, ఆలివ్‌నూనె, బీన్స్, గుడ్లు, అవిసె గింజలు.. మొదలైన వాటిలో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

సరిపడినన్ని నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం తెలిసిందే. కానీ ఈ సులభమైన చిట్కాను పాటించేవారు మాత్రం తక్కువే అని చెబుతున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే. అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజూ సరిపడినన్ని నీళ్లు తాగమని నిపుణులు సూచిస్న?న్నారు. అలాగే కొబ్బరినీళ్లు.. మొదలైనవి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు.



గ్రీన్ టీ..

గ్రీన్ టీతో చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని మెరుగుపరచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మంచి ఫలితం పొందచ్చంటున్నారు నిపుణులు. దీనికి ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలే కారణమట.

ద్రవ పదార్థాలు..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026



# రాఖీ పండక్కి భోగి

కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో 'భోగి' పేరుతో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతోంది. కేకే రాధామోహన్ నిర్మాత. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ బుధవారం ఫస్ట్‌లుక్‌ని పంచుకుంది. సాధారణంగా చాక్లెట్‌బాయ్‌లా ప్రేమకథల్లో ఒదిగిపోయే శర్వా.. ఈ సినిమాలో తను పోషిస్తోన్న గంగ పాత్ర కోసం ఓ కొత్త మేకోవర్‌ని చూపించారు. మాసిన జుట్టు.. డార్క్ స్కిన్.. గుబురు మీసాలతో చేతిలో కత్తి పట్టుకుని రగ్గడ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో రెండు యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఆసక్తికర కథతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్ మన్నె.



# వృషకర్మ ప్రపంచంలోకి ఆ రోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. ఈ గ్లింప్స్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని.. దీని కథను ప్రేక్షకులకు పరిచయం చేయనుంది చిత్రబృందం. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా అలరించనున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆలోటు తీరింది: రాజమౌళి

"బాహుబలి', 'ఈగ' లాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మన దగ్గర మోషన్ క్యాప్చర్ సాంకేతికత అందుబాటులో ఉంటే బాగుండేదని అనుకునేవాణ్ని" అని దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఇప్పుడా సాంకేతికత అన్నపూర్ణ స్టూడియోలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 'వారణాసి' సినిమా కోసం అన్నపూర్ణలోని ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని వాడి కీలక సన్నివేశాలు తీశామని.. అవి అద్భుతంగా వచ్చాయని తెలియజేశారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సాంకేతికతను అన్నపూర్ణ సంస్థ, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ.. "భారతదేశంలో ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు ఉన్నారు. కానీ, ఆ అధునాతన సౌకర్యాలు ఇక్కడ లేవు. కానీ, ఇప్పుడా లోటు ఏ అండ్ ఎంతో తీరిపోయింది. దీని ద్వారా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఆలోచనాధోరణిని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా చూసిన మోషన్ క్యాప్ ల్యాబ్‌లలో ఏ అండ్ ఎం అత్యంత కచ్చితమైనది. పని తీరు చాలా గొప్పది. 'వారణాసి'లోని కీలక సీన్స్ ఇక్కడే షూట్ చేశాం. ఫలితాలు అద్భుతంగా వచ్చాయి" అన్నారు."ఇప్పుడు భారత సినిమా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇదింకా ఎత్తుకు చేరాలి" అన్నారు అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో శోభు యార్లగడ్డ, బ్రైట్ ఇనెసన్ తదితరులు పాల్గొన్నారు.



# 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ.. జీవీ ప్రకాష్ సరసన హీరోయిన్ ఛాన్స్

బేబీ' చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగానే కాక నటుడిగానూ బిజీగా ఉన్న జీవీ ప్రకాష్, ప్రస్తుతం వరుసగా వినూత్న చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆయన హీరోగా విఘ్నేష్ కార్తిక్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం.
గతంలో అజిత్ హీరోగా వచ్చిన 'వలిమై' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన వైష్ణవి.. ఇప్పుడు జీవీ ప్రకాష్? సినిమాతో హీరోయిన్‌గా పూర్తి స్థాయిలో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక లవ్ మీ, జాక్ చిత్రాల్లో నటించిన వైష్ణవికి ఆశించిన స్థాయి విజయాలు రాలేదు.
ప్రస్తుతం 'బేబి' కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ ఆనంద్ దేవరకొండకు జంటగా 'ఎపిక్' చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె కడలి అనే పాత్ర పోషిస్తోంది. '90స్' వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది.



# 'పెద్ది' క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం.. సెకండ్ సింగిల్ ఎప్పుడంటే?

'చికిరి చికిరి' అంటూ అటు యూత్‌ను, ఇటు సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేశారు రామ్ చరణ్ . పాటలో చరణ్ వేసిన హుక్ స్టెప్‌ను ఎంతమంది రీక్రియేట్ చేశారో లెక్కేలేదు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ మరోసారి చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పెద్ది' జాన్వీ కపూర్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా నుంచి మరో పాట యువతను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది.'నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే నువ్వేమి పొడిచావనే!! రై రై రారా రై రై రారా..' అంటూ సాగే పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఈ పాట మిమ్మల్ని మరింత ఉత్తేజితం చేస్తుంది" అని పేర్కొన్నారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ మూవీ మార్చి 27న విడుదల కావాల్సి ఉంది. ఇంకా కొంత భాగం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండటంతో ఏప్రిల్ 30కి వాయిదా పడింది. మరోవైపు 'చికిరి చికిరి' పాట రికార్డులు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగు లిరికల్ వీడియో ఇప్పటికే 175 మిలియన్ల వ్యూస్ దాటేసింది.

# ఫ్యాన్స్‌కు ఫుల్ మాస్ ట్రీట్.. ఐదోసారి అదే దర్శకుడితో అజిత్ కుమార్



కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ అనగానే వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు గుర్తొస్తాయి. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ జోడీ బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అజిత్ తన 65వ ప్రాజెక్ట్ కోసం మరోసారి శివకే మొగ్గు చూపినట్లు కోలీవుడ్ సమాచారం.ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శివ, అజిత్‌తో తన తదుపరి చిత్రం గురించి స్పందించారు. అభిమానులు చాలా కాలంగా తమ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని చెప్పారు.ఈసారి స్టోరీ విషయంలో ఓ కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నామని శివ హింట్ ఇచ్చారు. సూర్య హీరోగా శివ తీసిన 'కంగువ' చిత్రం డిజాస్టర్ అయింది. ఈ నేపథ్యంలో అజిత్‌తో ఎలాంటి సినిమా చేయబోతున్నాడా అనే ఆసక్తి నెలకొంది.

# క్రేజీ మల్టీస్టారర్.. ప్రకటించిన అనిల్ రావిపూడి



చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకూ చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేశ్ కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో తన తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్లు గురువారం అనిల్ ప్రకటించారు."మొదటి 'వంద కోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేశ్ గారితో.. 'మొదటిసారి బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో నందమూరి కల్యాణ్‌రామ్ గారితో కలిసి 2027 మొదటి పండగకి మీ, ముందుకు వస్తున్నాం"

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131